ANDHRA BHOOMI Regd. No. H. 3120.
SECUNDERABAD, ANDHRA PRADESH

Grams "BHOOMI"
Office: Three Lines—72126
Phone: Editorial—72127

ఉదయం * *

Largest Circulated Telugu Daily Published from the Capital

పండుగఅమ్మకం !
15 నుండి 10% వరకు డిస్కౌంట్
* సూటింగులు * షర్టింగులు
స్త్రీల డ్రెస్ మెటీరియల్ మరియు
అద్భుతమైన చీరెలు
సిల్క్ కార్నర్
అమ్రా మసీదు చేరువలో, ఆబిడ్ రోడ్.
(Khas & Sons)

ఆంధ్రభూమి

ఎడిటర్ : గోరా శాస్త్రి

బ్రహ్మాండమైన పండుగ అమ్మకం !
ప్రముఖ మిల్లుల
అన్ని రకాల సూటింగులు, షర్టింగులు, చీరెలు,
డ్రెస్ మెటీరియల్ పై 5% డిస్కౌంట్
భోటాయ్ ట్రేడింగ్ కంపెనీ
జూబ్లీ పోస్టాఫీసు ఎదుట,
ఎర్రగడ్డ, హైదరాబాదు. ఫోను 41482
సాధన టెక్స్‌టైల్ మిల్స్ (పి) లిమిటెడ్
బొంబాయివారి ప్రత్యేకంగా ఏర్పాటైన షో రూమ్

113536

సంపుటి : 15 సంచిక 348 * సికిందరాబాద్ 20-9-1975 శనివారం * 8 పేజీలు 25 పైసలు

ప్రధాని కేసులో ఇతర అంశాలపై సుప్రీమ్‌కోర్టు విచారణ

39వ రాజ్యాంగసవరణ చెల్లుబాటుపై మరికొంత ఆలోచన అవసరమని న్యాయమూర్తుల భావన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 19 (పి.టి.ఐ)

రాజ్యాంగం 39వ సవరణబిల్లు చెల్లుతుందా లేదా అనే అంశంపై మరికొంత ఆలోచించవలసి ఉన్నదనిభావిస్తూ సుప్రీమ్‌కోర్టు నేడు ప్రధాని ఎన్నిక కేసుకు సంబంధించిన కొన్ని ఇతరఅంశాల పరిశీలన ప్రారంభించింది.

గత ఆగస్టు 26 నుండి సుమారు మూడువారాలుగా సుప్రీమ్‌కోర్టు ప్రధాని ఎన్నిక వివాదంపై కోర్టు విచారణ జరుపడానికి వీలైందని అంశవిధించిన ఈ రాజ్యాంగ సవరణపైనే ప్రధాని ఆలోచన సాగించింది.

ప్రధాని ఎన్నిక కేసు అప్పీలుపైన ఆమె పక్షాన శ్రీ ఎ. కె. సేన్ చేసిన వాదనను సుప్రీమ్‌కోర్టు నేడు రెండు గంటలపాటు విన్నది. ఆ తర్వాత ఆయనను వారించి శ్రీ రాజ్‌నారాయణ్ న్యాయవాది శ్రీ శాంతిభూషణ్‌ను నరికొత ఎన్నికల సవరణచట్టంపై వాదించవలసిందిగా కోరింది.

సవరించిన ఎన్నికల చట్టం చెల్లుతుందనే కోర్టు భావించి దానిపై వాదోపవాదాలను వినవలసిఉంటుందని బెంచి అభిప్రాయపడింది. ఈచట్టం దృష్ట్యా శ్రీమతి గాంధీ ఎన్నికకు వ్యతిరేకంగా అలహాబాదు హైకోర్టు చెప్పిన తీర్పునకు అడ్డురమేలేకుండా పోతుందని శ్రీ ఎ. కె. సేన్ లోగడ వాదించారు.

శ్రీ శాంతిభూషణ్ తన వాదనను కొనసాగిస్తూ శ్రీమతి ఇందిరాగాంధీ అప్పీలు. శ్రీ రాజ్‌నారాయణ్ క్రాస్ అప్పీలువల్ల ఎన్నికల సవరణ చట్టానికి స్థాయిత్వం వచ్చిందన్నారు.

ఆయన తన వాదాన్ని ప్రారంభించినప్పుడు మగింపునప్పుడు సవరణచెల్లుబాటు, అప్పీలు ఉచితానుచితాలపై ఉభయ పక్షాలవాదాలను పినదలచుకొన్నామనిబెంచి న్యాయమూర్తులు స్పష్టంచేశారు.

ఆ తర్వాత శ్రీ సేన్ కేసును గురించి వివరించారు. ప్రజాప్రాతినిధ్యచట్టంలోని సవరింపని నిబంధనలనుబట్టి తీర్పుచెప్పడంలో అలహాబాదు హైకోర్టు పొరపాటు పడిందని శ్రీ సేన్ అన్నారు.

శ్రీ సేన్ వాదిస్తుండగా బెంచి అతనిని వారించింది. న్యాయమూర్తులు కొంతసేపు సమాలోచనలు జరుపుకున్నారు. అతర్వాత ఎన్నికలసవరణ చట్టంపైనే మొదట శ్రీ శాంతిభూషణ్‌ను వాదించమని కోరారు.

ఎన్నికలచట్టం సవరణబాగాలేదనే అభిప్రాయంతో విచారణ ప్రారంభింపలేమని న్యాయమూర్తి శ్రీ మాథ్యూ అన్నారు.

సవరణ చెల్లుబాటును గురించి నిర్ణయించి అతర్వాత అప్పీలు విచారణ ప్రారంభించడం బాగుంటుందని శ్రీ శాంతిభూషణ్ అనగా అవిషయంలో ఇంకా పరిశీలన అవసరమని న్యాయమూర్తి మాథ్యూ అన్నారు.

ఎన్నికల చట్టం సవరణ చెల్లుబాటుకు సంబంధించిన తరువాతి అంశాన్ని కోర్టు పరిశీలించగలదని న్యాయమూర్తిఅన్నారు. ఎన్నికలో పోటీచేసే అభ్యర్థి నామినేషన్ పత్రాలు దాఖలుచేయడానికి ముందుకూడా అవినీతికం చర్యలకు పాల్పడకుండాప్రజా ప్రాతినిధ్య చట్టంలో అంశఉండాలని శ్రీ శాంతిభూషణ్ అన్నారు. ప్రస్తుత సవరణ ప్రకారం ఎన్నికలో పోటీచేయడానికి నామినేట్ చేసిన తర్వాతనే అభ్యర్థి అభ్యర్థిగా పరిగణింపబడుతాడని అభ్యర్థిని గురించి నిర్వచించారు.

సవరించని చట్టం క్రిందకూడా ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ 1971 లోక్‌సభ ఎన్నికలలో 1970 డిసెంబరు 29నాటి నుండి అభ్యర్థికారని 1971 జనవరి 27న ప్రతినిధిని ఎన్నుకోవలసిందిగారాయ్‌బరేలీ వోటర్లను అధికార ప్రకటనద్వారా కోరిన తేదీనుండి మాత్రమే ఆమె అభ్యర్థిగా పరిగణింపబడుతారని శ్రీ ఎ. కె. సేన్ వాదించారు

మంత్రికొడుకుగాచెప్పుకొన్న వ్యక్తికిజైలు

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, సెప్టెంబరు 19

మంత్రిగారి కుమారుడ్నే అని చెప్పుకుంటూ నగరంలో కొందరిని మోసం చేయ ప్రయత్నించిన 22 ఏళ్ళ యువకుడు మహమ్మద్ మొయినుద్దీన్ తన మోసాలకు ప్రతిఫలంగా జైలుశిక్ష అనుభవించవలసి వచ్చింది.

ఆదిలాబాద్ జిల్లాలోని నిర్మల్‌కు చెందిన ఆయువకునికి నగర మేజస్ట్రేట్ నాలుగు నెలల జైలుశిక్ష విధించారు.

ఈకేసులో నిందితుడైన మొయినుద్దీన్ తానొక మంత్రిగారి పెంపుడు కుమారుడనన్నట్లు నటిస్తూ నగరంలోని ఎవరివురికి మంత్రిగారే టెలిఫోన్ చేసినట్లు భ్రమగొలిపేట్టుగా తానే టెలిఫోన్ చేస్తూ స్టూడెంట్స్ యూనియన్ కార్యకలాపాల పేరుతో పలువురినుండి డబ్బు వసూలు చేయడం కోసం ప్రయత్నించాడు.

రాష్ట్రమంత్రులలో ఒకమంత్రిగారి కుటుంబ విషయాలు మొయినుద్దీన్‌కు బాగా తెలిసి యుండడంవల్ల దానిని వినియోగించుకొని తానుమంత్రిగారి పెంపుడు కుమారుడుగా నటిస్తూ నగరంలోని వ్యాపారస్తులనుండి డబ్బు వసూలు చేయడం మొదలు పెట్టాడు.

గత జూలై 31న నిందితుడు సంజీవరెడ్డినగర్‌లోని ఒక సంపన్నునికి టెలిఫోన్ చేసి తాను ఆ సంపన్నుని వదనున్న అత్యాధునికమైన కారును కొంటానని కారును ఒకసారి నడిపించి చూస్తానని చెప్పాడు. అసంపన్నుడు అతని కోరికకు సమ్మతించి అతనిని తర్వాత రమ్మని చెప్పి వెంటనే మంత్రిగారి ఇంటినుండి వాస్తవ విషయాలు తెలుసుకొని పోలీసులకు తెలియచేశాడు. మొయినుద్దీన్ ఆసంపన్నుని గృహానికి వచ్చేసరికి పక్కీలోని పోలీసులు అతనినిఅరెస్టు చేసి అసలు విషయాలు రాబట్టారు.

నిందితుడు మొయినుద్దీన్ నిజామాబాద్‌లో మెట్రిక్యులేషన్ పూర్తిచేసి హైదరాబాద్ వచ్చి స్థిరవడి హిమాయత్‌నగర్‌లో ఒకగది అద్దెకుతీసుకొని ఉంటున్నాడు. గాంధీ ఆస్పత్రినుండి ఒక డాక్టర్‌కు చెందిన హౌస్‌కోట్‌ను దొంగిలించాడు. నాంపల్లిలోని ఒక వర్తకుని దుకాణంనుండి స్టెతస్కోప్ కొన్నాడు. ఆ రెండింటినీ ధరించి తిరుగుతూ తానొక పెడికల్ స్టూడెంటునని చెప్పుకుంటున్నాడు. మోసంతో వ్యాపార సంస్థలనుండి డబ్బు వసూలు చేస్తున్న అతని కార్యక్రమంలో అతడు ఒక ట్రాన్స్‌పోర్టు కంపెనీవారిని మోసంచేసి 250 రూపాయలు వసూలుచేసినట్టు కూడా తెలియవచ్చింది.

సంజీవరెడ్డినగర్ డిటెక్టివ్ సబ్ ఇన్‌స్పెక్టర్ శ్రీ శ్రీనివాసి ఈ కేసు దర్యాప్తు చేశారు.

రాజకీయ రంగంలోకూడా అవినీతిపరుల ఏరివేత

త్వరలో అట్టిపరిస్థితి ఏర్పడవచ్చని ముఖ్యమంత్రి వెంగళరావు సూచన

హైదరాబాద్, సెప్టెంబర్ 19 (ఎ.పి.ఐ) ఏరివేత కార్యక్రమాన్ని అనధికారులు కూడా ఎదుర్కొనే రోజులు దూరంగా లేవని ముఖ్యమంత్రి శ్రీ జె. వెంగళరావు నేడు ఇక్కడ అన్నారు.

సనత్‌నగర్ పారిశ్రామిక ప్రాంతంలో పౌరుల సహకారమిటీ ఆధ్వర్యంలో జరిగిన సభలో ప్రసంగిస్తూ ముఖ్యమంత్రి, అవినీతి పరులు అసమర్థులైన రాజకీయ వాదులను కూడా ప్రజానేతా రంగంనుండి బయటికి పంపేరోజులు వస్తాయని, ఇప్పుడుప్రభుత్వ ఉద్యోగులలో అసమర్థులు అవినీతి పరుల ఏరివేత కొనసాగుతున్నదని వివరించారు.

అత్యవసర పరిస్థితి జాతిలో క్రమశిక్షణా భావాన్ని క్రమశిక్షణా యుతమైన జీవన విధానాన్ని నెలకొల్పిందనీ ఇంతకు క్రితం స్వేచ్ఛను దుర్వినియోగం చేశారనీ ఇప్పుడు ప్రజలకు క్రమశిక్షణ అవసరమేమిటో తెలిసి వచ్చిందనీ ముఖ్యమంత్రి అన్నారు.

పారిశ్రామిక రంగంలో, శాంతి పరిపోషణలో ఆంధ్రప్రదేశ్ పేరు తెచ్చుకున్నదని ఉత్పత్తిని పెంపొందించి కార్మికులు భాగస్వాములు కావాలని అన్ని ప్రభుత్వ పరిశ్రమలలోను కార్మికుల ప్రతినిధులను డైరెక్టర్లుగా నామినేట్ చేస్తామని ముఖ్యమంత్రి చెప్పారు.

కార్మికమంత్రి శ్రీ అంజయ్య ప్రసంగిస్తూ లే ఆఫ్ కాలంలో పరిశ్రమల యజమానులు కార్మికులకు 50శాతం వేతనాలు చెల్లించేట్టు చేస్తామని చెప్పారు. తప్పనిసరి మధ్యవర్తిత్వానికి బదులుగా కార్మిక తగాదాలు మార్చాలని పెట్టుబడి దారీ గుత్తాధికార నిర్మూలనకు అత్యవసర పరిస్థితిని వినియోగించుకోవాలని ఆయన అన్నారు.

విధానసభ డిప్యూటీ స్పీకర్ ఎస్. రహమత్ అలీ మాట్లాడుతూ ప్రజాజీవనంలో కల అవినీతిపరులైన అసమర్థులైన రాజకీయ వాదులను ఏరివేయాలన్నారు. రాష్ట్ర ఎన్ టి యు సి అధ్యక్షులు జి. సంజీవరెడ్డి పి ఎల్ 480 పరిశ్రమను జాతీయం చేయాలని సూచించారు.

మతాధిపత్యవాదులకు వి. వి. యం. చెప్పిన

హైదరాబాద్, సెప్టెంబర్ 19 (పి.టి.ఐ)

బంగ్లాదేశ్ పరిణామాల దృష్ట్యా మన దేశంలో మితవాద, అభివృద్ధి నిరోధక శక్తులనుండి ప్రమాదం వాటిల్లగలదని సూచించినట్లయితే భారత కమ్యూనిస్టుపార్టీ రాష్ట్రశాఖ కార్యవర్గం హెచ్చరించినది. మితవాద అభివృద్ధి నిరోధక శక్తులన్నీ తిరిగి ఏకం కావడానికి ప్రయత్నిస్తున్నాయనీ, వాటి కార్యక్రమాన్నికూడా అవి రూపొందించుకొనున్నాయనీ ఈనెల 12 నుండి 14 వరకు ఇక్కడ జరిగిన కార్యవర్గం హెచ్చరించినది.

స్వాతంత్ర్యం, ప్రజాస్వామ్యం, అయిక్యతను కాపాడాలనే ఆకాంక్షగల ప్రజాస్వామిక శక్తులు దేశంలో కొనవలేదు.

అభివృద్ధి నిరోధక శక్తులు తమ్మిగ్గర నేలదానికి పాటుపడాలి 20 సూత్రాల ఆర్థిక కార్యక్రమంలోపాటు ఇతర ప్రగతికామక పథకాల అమలుకై ప్రజాస్వామిక శక్తులను సమైక్యపరచడం అవసరమని ముఖ్యంగా కాంగ్రెస్, కమ్యూనిస్టు ఇతర దేశభక్తి పూరిత ప్రజాస్వామిక పార్టీలు, ప్రజాసంస్థలమధ్య సమైక్యత సాధన అవసరమని తీర్మానంలో పేర్కొన్నారు.

మితవాద, అభివృద్ధి నిరోధక శక్తులకు వ్యతిరేకంగా పోరాటం సల్పడానికై సామపక్ష, ప్రజాస్వామిక శక్తులతో కలిసిపోవాలని మార్క్సిస్టులకు తీర్మానం విజ్ఞప్తి చేసినది.

మౌనస్వీకరణలు అమలుకార్యక్రమాన్ని త్వరితం చేయాలని, ప్రభుత్వరంగ సంస్థల పాలకమండలులో కార్మికులకు ప్రాతినిధ్యం కల్పించాలని, వ్యవసాయ కూలీలు, వృత్తిపనివారలు, సన్నకారు రైతులు తీసుకున్న రుణాలను మాఫీ చేయాలని, మిగులు భూములను వెంటనే పేదలకు పంచాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ కార్యవర్గం తీర్మానం ఆమోదించినది.

రాష్ట్రీయ స్వయంసేవక్ ఆధీనంలో గల విద్యాలయాలన్నింటినీ స్వాధీనంచేసుకోవాలని, ఆర్.ఎస్.ఎస్, సి.ఇ.ఎ. ఆనందమార్గ్ అనుకూలశక్తులను పాలనరంగంనుండి తొలగించివేయాలని కమ్యూనిస్టుపార్టీ రాష్ట్రశాఖ ప్రభుత్వానికి సూచించినది.

ప్రతిపక్షాలతో చర్చల తర్వాతనే ఎన్నికల సంస్కరణలు

కేంద్ర న్యాయశాఖమంత్రి గోఖలేప్రకటన

న్యూఢిల్లీ సెప్టెంబర్ 19 (యు.ఎన్.ఐ)

ఎన్నికల సంస్కరణలపై ప్రభుత్వం ప్రతిపక్షాలతో సమగ్రమైన చర్చలు జరిపిన తర్వాతనే నిర్ణయం గైకొనగలదుగాని ఏకపక్షంగా ఏమీచేయదనీ న్యాయశాఖమంత్రి శ్రీ హెచ్.ఆర్. గోఖలే నేడు తన శాఖకు సంబంధించిన సలహాసంఘ సమావేశంలో మాట్లాడుతూ అన్నారు.

గుజరాత్ ఎన్నికలకు ముందు ప్రతిపక్షాలతో మూడుసార్లు చర్చలు జరిపిన మీదటనే నిబంధనలలో కొన్ని మార్పులు చేసినట్లు శ్రీ గోఖలే గుర్తు చేశారు.

పేదలకు న్యాయసహాయంచేసే విషయంలో రాష్ట్రాలు అంతగా ఉత్సాహం చూపించనప్పటికీ కేంద్ర ప్రభుత్వం ఈ పథకాన్ని చేపట్టగలదని కేంద్ర మంత్రి ప్రకటించారు.

కృష్ణయ్యర్ కమిటీని రాష్ట్రాలకు పంపించినప్పటికీ రాష్ట్రాలు ఈవిషయంలో ఆసక్తి కనబరచనందుకు ఆయన విచారం వెలిబుచ్చారు.

పేదప్రజలకు వారి హక్కులను సాధించి పెట్టడానికి వారికి న్యాయ సహాయం కల్పించవలసిన అవసరమెంతైన ఉన్నదని ఆయన అన్నారు.

రాజ్యాంగ సవరణ

రాజ్యాంగాన్ని ఎట్లామార్చేదీ తానిప్పుడే చెప్పలేనని సవరణలకు ఇంకా స్పష్టమైన రూపు మేర్పడవలసి ఉన్నదని ఆయన అన్నారు.

ప్రజల ఆకాంక్షల్ని పూరిచేయాలంటే రాజ్యాంగాన్ని మార్చివేయవలసి ఉంటుందని ఆయన ఈమధ్య బొంబాయిలోచేసిన ప్రకటనను గుర్తుచేశారు.

రాజ్యాంగంలో ప్రధానమైన మార్పులు చేయవలసిన అవసరాన్ని గురించి మంత్రి చెప్పారు.

బ్యాలెట్ పత్రంపైన వోటరు సంతకం లేక వేలిముద్ర తీసుకునే పద్ధతికి స్వస్తి చెప్పనట్లుకూడా ఆయన తెలిపారు. ప్రతినియోజకవర్గం వోటర్లజాబితానుప్రభుత్వం గుర్తించిన రాజకీయపార్టీలకు ఇవ్వాలని కూడా నిర్ణయం గైకొన్నారు.

పార్లమెంటు ఉమ్మడిపరిశీలక సంఘం సిఫార్సులపై ఆధారపడి ఎన్నికలచట్టాన్ని సవరించడానికి ఉద్దేశించినబిల్లు ఒకసంవత్సర కాలంనుండి లోకసభ పరిశీలనలో ఉన్నది.

వరదబాధితుల నిధికి 1367రూపాయల విరాళం

హైదరాబాద్, సెప్టెంబర్ 19

తిరుమలగిరిలోని కేంద్రీయ విద్యాలయం నిర్బంధి, విద్యార్థులు ప్రధాని నిధిని పురస్కరించుకొని ప్రధాని వరద బాధితుల నిధికై 1367 రూపాయల విరాళాన్ని ఇచ్చారు. మరికొంత డబ్బు ప్రోగు చేయడానికికూడా వారు నిర్ణయించారు.

మూడంతస్తుల భవనం కూలగా 17 మంది మృతి

బొంబాయి, సెప్టెంబర్ 19

ఈ సంవత్సరం వరకాలంలో సంభవించిన అతి దారుణ సంఘటనగా నేడు కేంద్ర బొంబాయిలో ఒక పురాతన మూడు అంతస్తుల భవనంలోని ఒక భాగం కూలిపోగా మొత్తం 17 మంది మరణించారు. మరి ఎనమండుగురు తీవ్రంగా గాయపడ్డారు.

కూలిన భవనభాగం శిథిలాలను 12 గంటలపైగా తొలగిస్తూనే ఉన్నారు. వాటిని తొలగిస్తున్నకొద్దీ బయటపడుతున్న మృతదేహాలనుబట్టి మొత్తం 20 మందివరకు మృతులై ఉండవచ్చునని భావిస్తున్నట్టు ఆస్పత్రి అధికారులు అన్నారు.

రాత్రివరకూ ఆ శిథిలాల నిర్మూలన కార్యక్రమం కొనసాగుతూనే ఉన్నది.

70 ఏళ్ళనాటి "అయేషా మంజిల్" అనే ఈ భవనం శిథిలావస్థకు రావడంవల్ల రాష్ట్రప్రభుత్వ మరమ్మతులబోర్డువారు గత ఏడాదిగా ఆ భవనానికి మరమ్మతులు చేస్తూనే ఉన్నారు. మొతం 12 కుటుంబాలు ఈ భవనంలో కాపురం ఉంటుం

(మిగతా 2వ పేజీలో)

ప్రతిపక్షాల చర్యలకు మద్దతునిస్తున్న విదేశీ శక్తులపై ప్రధాని నిశిత విమర్శ

సెక్యులరిజం, సోషలిజం, ప్రజాస్వామ్య ప్రబోధకుల సభలో ప్రసంగం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 19

ప్రజాస్వామ్య హక్కులకు వ్యతిరేకంగా దేశంలో పని చేస్తున్న ప్రవృత్తి శక్తులకు 'కొన్ని విదేశశక్తులు' మద్దతు నివ్వడాన్ని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ నేడు నిరసించారు.

సెక్యులరిజం, సోషలిజం, ప్రజాస్వామ్య ప్రబోధకుల ప్రథమ అఖిలభారత మహాసభను ప్రారంభిస్తూ ప్రధాని ఈశక్తులలో కొన్నింటికి విదేశాల నుండి చాలా మద్దతు లభిస్తున్నదని అన్నారు. పార్లమెంట్ సభ్యులకు, శాసనసభ్యులకు విదేశీ పత్రికలను పోస్టు ద్వారా పంపడం జరుగుతున్నదని కూడా అన్నారు.

దేశం ముందున్న ప్రశ్నేమిటంటే ఈ శక్తులను దేశపాలనా బాధ్యతలను హస్తగతం చేసుకోనివ్వాలా లేక త్రిప్పికొట్టాలా అన్నదేనని ఆమె అన్నారు. "నేమ్ బ్రతికి ఉన్నంతకాలం ఈ శక్తులు దేశాన్ని హస్తగతం చేసుకోనివ్వను" అని ఆమె ప్రకటించారు.

"నేను లేకపోతే ఏమవుతుందన్నది కూడా ప్రశ్నేనని" ఆమె అన్నారు. "దేశప్రజలలో ఎంతమంది ఈ పోరాటాన్ని కొనసాగింపబోతున్నారు" అని ఆమె ప్రశ్నించారు.

ఈ ప్రబోధకులు యువకులను ఈ సెక్యులర్ వ్యతిరేక, ప్రజాస్వామ్య వ్యతిరేక శక్తులకు వ్యతిరేకంగా పోరాడటానికి అయత్తపరచాలని ఆమె కోరారు.

ప్రజాస్వామ్య హక్కులను హరించివేశానని తమను నిందించినవారిని ప్రధాని నిశితంగావిమర్శించారు "29వజూన్ తర్వాత నేను, నా కుటుంబ సభ్యులు, రాష్ట్రాల ముఖ్యమంత్రులు, వారికుటుంబాలవారిని నన్ను బలపరచే అందరినీ హతమార్చినట్టయితే అప్పుడు ఈదేశం ప్రజాస్వామ్య దేశంగా పరిగణింపబడేదా అని ఆమె ప్రశ్నించారు.

భారతీయ పదతి ప్రజాస్వామ్యం ఇది కాదు అని ఆమె పేర్కొన్నారు.

ప్రజాస్వామ్యం అంటే ప్రజాభిప్రాయం చెల్లుబాటు కావడమేనని అయితే ప్రధాని మేము ప్రజలందరి బాగు కోరుతున్నామని ఆమె ప్రశ్నించారు.

(మిగతా 5వ పేజీలో)

సేద్యపు నీటి వనరుల సక్రమ వినియోగంద్వారా అధికోత్పత్తి

మహబూబ్‌నగర్‌లో రబ్బీ ఉద్యమానికి మంత్రి చొక్కారావు ప్రారంభోత్సవం

మహబూబ్‌నగర్, సెప్టెంబర్ 19

ఎక్కువభూమిని తరి సేద్యం క్రిందికి తేవడానికి చెరువులు బావులలో లభ్యమయ్యే నీటిని సవ్యంగా వినియోగించుకోవాలని, వృధాగా పోనివ్వరాదని రాష్ట్ర వ్యవసాయమంత్రి శ్రీ జె. చొక్కారావు సలహాఇచ్చారు.

రబ్బీఉద్యమ ప్రారంభోత్సవ సందర్భంగా నిన్న ఇక్కడ వ్యవసాయమంత్రి వ్యవసాయ సహాయ అధికారుల జిల్లాస్థాయి మహాసభను ప్రారంభించారు.

వ్యవసాయ, సహకార, పంచాయత్ రాజ్, పి.డబ్ల్యు.డి. శాఖలమధ్య సమన్వయం అవసరమని వ్యవసాయ ఉత్పత్తి పెరిగేరీతిగా రైతులకు సకాలంలో సహాయాన్ని అందివ్వాలని మంత్రి సలహా ఇచ్చారు.

వ్యవసాయ శాఖతోపాటు వాణిజ్యసహకార బ్యాంకులు బలహీనవర్గాలకు అవసరమైన వరవతి సౌకర్యాన్ని ఇవ్వాలని మంత్రి సూచించారు.

విస్తృతంగా ఎరువుల వాడకానికై రుణాలు మంజూరు చేయడంలో అవినీతికిదిగే వారిపై ప్రభుత్వం ఆంతరంగిక భద్రతాచట్టాన్ని ప్రయోగించడానికి వెనుతీయదని శ్రీ చొక్కారావు హెచ్చరించారు

వ్యవసాయశాఖ డైరెక్టర్ టి.ఎస్.ఆర్ రావు, జిల్లాకలెక్టర్ శ్రీ హాండ్యన్, జిల్లా పరిషత్ చైర్‌మెన్ కె. కె. రెడ్డి, శాసన సభ్యుడు జైపాల్‌రెడ్డి ఈ సమావేశంలో ప్రసంగించారు.

తొలుత ఇక్కడికి 5 కిలోమీటర్ల దూరంలోకల పిల్లలమర్రి గ్రామంలో ట్రాక్టర్ ద్వారా సేద్యానికి మంత్రి చొక్కారావు ప్రారంభోత్సవం చేశారు.

పూలు, సండ్లతోటల నర్సరీలో మొక్కలను ఆయన నాటారు. కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలోకూడా మంత్రి ప్రసంగించారు.

పి. నర్సింగరావు నేడు ఢిల్లీ పయనం

హైదరాబాదు, సెప్టెంబర్ 19

రాష్ట్ర రోడ్డురవాణా కార్పొరేషన్ అధ్యక్షుడు శ్రీ పి. నరసింగరావు రేపు ఇక్కడనుండి విమానంలో ఢిల్లీకి బయలుదేరి వెడతారు.

గుంటూరుజిల్లా, మంగళగిరిలో పెద్దట్యూబుల ఫ్యాక్టరీ ఏర్పాటుకు సంబంధించిన విషయాలపై అధికారులతో ఆయన అక్కడ చర్చలు జరుపుతారు.

అంతఃకలహాలలో సైనిక జోక్యానికి కరామి విముఖత

నీరుల్, సెప్టెంబర్ 19 (రాయిటర్)

అంతఃకలహాలను అణచివేసేందుకై సైన్యాన్ని ఏలిపించేదిలేదనీ, అంతకన్నా రాజీనామా చేయడానికే తాను సుముఖంగా వున్నాననీ లెబనాన్ ప్రధాని రషిద్‌కరామి నిన్న హెచ్చరించారు.

నలుగురు లెబనీస్ ముస్లిమ్‌నాయకులు పాలస్తీనా కమాండ్ చీఫ్ అరాఫత్‌అంగీకరించిన పక్షంలో సైనికజోక్యాన్ని తాను కూడా అంగీకరించదలచినట్లు ఆయన చెప్పారు.

అదనపు వనరుల సమీకరణకై రాష్ట్రాలకు రిజర్వు బ్యాంకు సలహా

న్యూఢిల్లీ, సెప్టెంబరు 19 (ఏటిఐ)

ఉద్యోగులకు అదనపుకరువుభత్యాన్ని ఇవ్వడం, వివిధ అభివృద్ధి పథకాల వ్యయం పెరగడంవల్ల రాష్ట్ర బడ్జెట్‌లపై ఏర్పడనున్న ఒత్తిడులను తట్టుకోవడానికిగాను అదనపు నిల్వలను సమీకరించుకొనవలసిన ఆవశ్యకత కలదని రాష్ట్రాలకు రిజర్వుబ్యాంకు సూచించింది.

1974-75లో రాష్ట్ర ప్రభుత్వాలు తగు పాటిగా అదనపు వనరుల చేకరణ వల్ల తమ బడ్జెట్లను సరిగా నిర్వహించుకోగలిగాయి. కాని పరిమాణ సంవత్సర పరిస్థితి అవిధంగా లేదు. రాష్ట్ర ప్రభుత్వాలు 83 కోట్ల మేరకు అదనపు వనరుల సమీకరణకు చర్యలు తీసుకుంటున్నాయి.

రాజ్ కమిటి సిఫారసులను అనుసరించి వ్యవసాయ రంగం నుండి అదనపు వనరుల సేకరణకు పెక్కు రాష్ట్ర ప్రభుత్వాలు కృషిచేయవలసి ఉన్నది. 1974-75లో రాష్ట్ర ప్రభుత్వాలు అదనపు వనరులను సమీకరించుకోవడం వల్ల అభివృద్ధేతర ఖర్చులుపోను, అభివృద్ధి

(మిగతా 2వ పేజీలో)

లుంగీలు, చొక్కాల ఎగుమతికి అర్థర్లు

హైదరాబాదు, సెప్టెంబర్ 19

నెలకు 50వేల చొక్కాలను 32 లక్షల మీటర్ల లుంగీలను ఎగుమతిచేసేవిషయమై రాష్ట్రటెక్స్‌టైల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌సమాచారాన్ని కొన్ని విదేశాలవారు కోరారు.

ప్రభుత్వ ఆధ్వర్యంలోగల ఈ కార్పొరేషన్ ప్రస్తుతం అమెరికాకు 400 డజన్ల చొక్కాలను పంపడానికి అర్థరు తీసుకున్నది. ఈఅర్థరును రెడీమేడ్ దుస్తుల సహకార సంస్థలు పూర్తిచేస్తాయి.

ఈనెల 26న ఢిల్లీలో ప్రారంభమయ్యే అఖిలభారత దుస్తుల ప్రదర్శనలో ఈ కార్పొరేషన్ పాల్గొంటున్నది. ఈప్రదర్శనను పెక్కుదేశాలనుండి వచ్చే రెండు వేలమంది దిగుమతిదారులు దర్శిస్తారు. ఈకార్పొరేషన్ చేనేతవస్త్రాలను అర్థరు పద్ధతిపై ఉద్యోగులకు విక్రయించే కార్యక్రమాన్ని చేపట్టింది.

తూర్పు గోదావరి జిల్లాలో గిరిజన సంక్షేమ పథకం

రాజమండ్రి, సెప్టెంబర్ 19

గిరిజనుల సామాజిక ఆర్థిక ప్రగతిని అభివృద్ధిపరచడానికై తూర్పు గోదావరి జిల్లాలో సమగ్రపథకాన్ని త్వరలో అమలు జరుపుతారని ఇక్కడికి 50మైళ్ళదూరంలో గల మారేడుమిల్లిలో మంత్రి బొడ్డు రామమూర్తి తెలిపారు.

ఇబ్బందికరంలేని శ్రీకాకుళం, నిజామాబాద్, ఆదిలాబాద్ జిల్లాలలో అమలు జరుపుతున్నారని పశ్చిమ గోదావరి మహబూబ్‌నగరం జిల్లాలోకూడా అమలుజరుపుతారని ఆయన తెలిపారు.

అహమ్మదాబాద్ ఢిల్లీ మధ్య తిరిగి రెళ్ళ రాకపోకలు

బొంబాయి, సెప్టెంబర్ 19

అహమ్మదాబాద్-ఢిల్లీ మధ్య రెళ్ళ రాకపోకలు ఇవాళ పునరుద్ధరణకు నోచుకున్నాయి. సబర్మతీ స్టేషన్‌లోని ఇంజిన్ షెడ్‌లో ఇటీవల సంభవించిన అగ్నిప్రమాదంవల్ల నిలిచిపోయిన రెళ్ళరాకపోకలు బ్రిడ్జి మరమ్మతులు పూర్తి అనంతరం తిరిగి ప్రారంభమైనాయి

పంచాంగం

శనివారం–సెప్టెంబరు 20

స్వస్తిశ్రీ చాంద్రమాన రాక్షసనామ సంవత్సర భాద్రపద శుక్ల పూర్ణిమ సాయం త్రిశ్లో గం. 5-20 విరామ వరకు తదుపరి కృష్ణ పాడ్యమి పూర్వాభాద్ర సాయంత్రం 5-15 విరామ వరకు తర్వాత ఉత్తరాభాద్ర నక్షత్రం రాత్రి (తెల్లవారుజామున) గం. 4-03 విరామ మండి గం. 5-51 విరామ్ల వరకు.

దినమంతయు సర్వ సాధారణముగా శుభము.

ఉదయము ప్రయాణములకు, ఉద్యోగ ప్రయత్నములకు శుభము.

మధ్యాహ్నం సాయంసమయములు వ్యాపారపు వ్యవహారములకు, బహిరంగ సభలకు శుభము.

వ్యాపారరంగం:- వెండి, బంగారము లు లాభము. పేర్లు ధన హెచ్చును. హానెలు.నూనెగింజలు ప్రత్తి, జనసంచార సుఖాతిశయముగా నుండును.

ఆంధ్రభూమి

శనివారం, సెప్టెంబర్ 20

మార్గదర్శక సూత్రాలు

ప్రజల బాహుళ్యపు వినియోగ వస్తువులను చిల్లర కొట్లలో క్రమపద్ధతిలో అందుబాటుగా ఉండేటట్టుచేయడానికి సత్వర భర్యలు తీసుకోవలసినదిగా కేంద్రప్రభుత్వం రాష్ట్రాలను కోరినట్టు వార్త వచ్చింది:– ఎమర్జెన్సీకిపూర్వపుస్థాయిలో వర్తకులు ఆహారధాన్యాలను ఇతర నిత్యావసరవస్తువులను నిల్వచేసి ఉంచడానికి సంకోచిస్తున్నారని సమూనా సర్వేలో వెల్లడై సమీదట కేంద్రం ఈ ఆదేశాలు అందించినదని:– కేంద్రం ముఖ్యమంత్రులకు ఏడుమార్గదర్శక సూత్రాలను అందించినది. వాటి ప్రాతిపదికపై వారు చర్యలను తీసుకోవలసి ఉంటుంది:– అందులో మొదటిది:– ఏదేని సరుకుని వర్తకవర్గంవారు సహాయ నిరాకరణ దృష్టితో నిల్వ చేయడానికి నిరాకరించే పక్షంలో ఆ సరుకు టోకు వ్యాపారానికి లైసెన్సింగ్ విధానం అమలు పరచడం:– రెండవది రాష్ట్రాలు నిల్వల పరిస్థితిని జాగ్రత్తగా పర్యవేక్షించడం:– ఏయే సరుకులకు ధరలపట్టికలను ప్రదర్శించాలో పరిశీలించడం:–నిజంగా సరుకుల వ్యాపారంచేసేవారికి వ్యాగన్ల సరఫరాఅయ్యేటట్టు చూడటం, వీలైనంత సీనియర్ అధికారుల స్థాయిలో విచక్షణను ఉపయోగించి సత్వరయోచిత నిర్ణయాన్ని గైకొనడం:– వర్తకులలో నిజాయితీపరులైనవారువర్ధిల్లే వాతావరణాన్ని కల్పించడం.

ఈ మార్గదర్శక సూత్రాలను వివరించి కేంద్ర సరఫరాశాఖ మంత్రి శ్రీ టి. ఎ. పాయ్ మార్కెట్లలో కొరతలు ఏర్పడటానికి అవకాశాలున్న ప్రాంతాలలో ఆహారధాన్యాలు, ఇతర నిత్యావసర సరుకుల నిల్వలు ఏ విధంగా ఉన్నవీ తెలియపరుస్తూ తనకు నివేదికలు పంపాలని ముఖ్యమంత్రులను కోరారు. ధరలను నిలకడగా ఉంచడానికి సరఫరాలు స్వయంగా ఉండేటట్టు చూడటానికి సూచనలు కూడా చేయాలని ఆయన కోరారు. నీతిబాహ్యులతో వ్యాపారం చేసుకునేవారి వ్యవహారాల్లో అవరోధాలు కల్పించడం ప్రభుత్వ లక్ష్యం కాదనీ, 20 సూత్రాల ఆర్థిక కార్యక్రమంలో పేర్కొన్నట్టు పౌరసరఫరా వ్యవస్థను కట్టుదిట్టం చేయడం కోసం, ధరలను అదుపులో పెట్టడంకోసం జనబాహుళ్యపు నిత్యావసర వస్తువులు సక్రమంగా అందుబాటులో ఉండేటట్టుచేయడం కోసం వర్తకులకు అవసరమైన సహాయాన్ని అందించడమే ప్రభుత్వ విధానమని స్పష్టపరచాలనికూడా ఆయన సూచించారు.

దీని వెనక ఉద్దేశ్యములన్నా సామాన్యుడు అవసరవస్తువుల కృత్రిమ కొరతలవల్ల బాధపడకుండాచూడటమే:– ఉదాహరణకు ఆహారధాన్యాలనే తీసుకుందాం.– దేశంలో పరిస్థితి ఎంతో సంతృప్తికరంగాఉన్నది.–సమయానికి వర్షాలు పడ్డాయి.– కొన్ని ప్రాంతాలు అతివృష్టికి గురి అయినా పంటబ్రహ్మాండంగా ఉండే అవకాశాలున్నాయి:– ఆహారోత్పత్తిఅన్నివాతరికార్డులను అధిగమించే సూచనలున్నాయి:–11కోట్ల టన్నుల మేర ఉత్పత్తిజరిగే సూచనలున్నాయి:– ఈ రంగంలో స్వయం సమృద్ధిని సాధించాలని చిరకాలంగా ఆకాంక్షిస్తున్న మనకు ఇది చాలా సంతోషకరమైనవార్త:– ఈ పరిస్థితి కారణంగా ఆహారధాన్యాల టోకు ధరలు తగ్గుముఖంపట్టాయి.–ధాన్యసేకరణ మొత్తం మీద బాగుంది.–మన రాష్ట్రంలో ముఖ్యమంత్రి (శ్రీ) జె. వెంగళరావు, వ్యవసాయ మంత్రి (శ్రీ) జె. చొక్కారావుల కృషి ఫలితంగా సేకరణ బ్రహ్మాండంగా జరిగింది:– రేపేదైనా అవాంతరం వస్తే ఆదుకోడానికి ధాన్యాన్ని నిలువచేసి ఉంచాలని కేంద్రప్రయోచిస్తున్నది:– ధరల తగ్గుదలవల్ల సామాన్యుడికి లాభం కలిగేటట్టు చూడవలసిన అవసరం ఉన్నది:– ఆహారధాన్యాల విషయంలో ఉన్న పరిస్థితే ఇతర నిత్యావసర వస్తువుల విషయంలో కూడా ఉంది:– కొరతల పరిస్థితి పోయింది – అన్ని రంగాలలో ఉత్పత్తి గణనీయంగా పెరిగింది:–పారిశ్రామికరంగంలో సంపూర్ణ ప్రశాంతత నెలకొన్నది.– విద్యుచ్ఛక్తిఉత్పత్తి సరఫరా పరిస్థితి మెరుగైంది.– మన రాష్ట్రంలో విద్యుద్వినియోగంపై ఆంక్షలన్నీ తొలగించారు– మొత్తంమీద క్లుప్తంగా చెప్పాలంటే ఆర్థిక వ్యవస్థ మెరుగైంది – ఇప్పుడే వినియోగదారుకు సహాయం లభించాలి:– నీతి పరులైన వర్తకులకు అవసరమైన సహాయసదుపాయాలు కల్పిస్తూనే వక్రమార్గం తొక్కేవారిపై కఠిన చర్యలు గైకొనాలి:– చక్కెర, వనస్పతి ధరలు పెరగడానికి ముఖ్యకారణం టోకు వర్తకుల కుయుక్తులే –ఉత్పత్తి రికార్డు స్థాయిలో అంటె 48 లక్షల టన్నులమేర జరిగినందున, తగినంత స్థానును ప్రభుత్వం విక్రయానికి విడుదల చేసినందున ధర తగ్గుముఖం పట్టి ఉండాలి:– కాని అలా జరగలేదు:– ఇతర వస్తువుల విషయంలోకూడా ఇదేపరిస్థితి – అందుచేత సరుకుల సరఫరా సక్రమంగా ఉన్నదా అనే విషయంపై నేరాల ధరలపైనకూడా పర్యవేక్షణ అవసరం:– రాష్ట్రాలకు కేంద్రం సూచించినఆచరణాత్మకమైన మార్గదర్శక సూత్రాలవెనకఉన్న పరమార్థం అదే.

నగర పి. ఐ. బి. ప్రధాన అధికారిగా వెంకటరత్నం

హైదరాబాద్, సెప్టెంబర్ 19

ప్రెస్ ఇన్‌ఫర్‌మేషన్ బ్యూరో హైదరాబాద్‌శాఖ ప్రధానాధికారిగా శ్రీ ఎస్. వెంకటరత్నం నేడు బాధ్యతలు స్వీకరించారు. ఆయన కార్యాలయం రిపోర్టు నెంబరు 37558 ఇందిరాభవన్ 390 త్రి ఆర్.టి. సంజీవరెడ్డినగర్ లో ఉంటుంది. మేజర్ ఎస్. వెంకటరత్నం రక్షణమంత్రిత్వశాఖ పౌరసంబంధాల అధికారిగా ఇంతవరకు పనిచేశారు.

శ్రీ వెంకటరత్నం ఆంధ్రవిశ్వవిద్యాలయంలో విద్యాభ్యాసంచేశారు. మద్రాస్‌లో స్వర్ణీయ భారతీయ విద్యాభవన్ పుస్తకాలయం అధ్యక్షులుగా పనిచేశారు. సిల్వర్‌జుబిలీ సంకలనకర్తగా పనిచేశారు. 1954లో మద్రాసులోని పి.ఐ.బి.ఆఫీసులో చేరారు. 1960లో హైదరాబాద్‌లో పి.ఐ.బి ఆఫీస్ పెట్టినప్పుడు ఇక్కడికివచ్చారు. ఢిల్లీలోని పి. ఐ. బి. కేంద్రకార్యాలయానికిబదలీ అయిన తర్వాత 1968 నుండి 74 వరకు వాణిజ్య ఇన్‌ఫర్మేషన్ విస్తృతి. పోస్టుశాఖల ప్రచారబాధ్యతలను నిర్వహించారు. ప్రస్తుతం ప్రెస్ సెన్సార్ ఆఫీసరయిన హెచ్.జె.డి. పెర్షాకు కొంతకాలం స్టాఫ్ ఆఫీసరుగా పనిచేశారు

మణిపూర్ రాష్ట్రంలోని లోక్‌టాక్ జలవిద్యుత్ ప్రాజెక్టును సందర్శించడానికి 1972లో కేంద్రఇన్‌ఫర్మేషన్ విస్తృతి మంత్రిపెంట వెళ్లినప్పుడు జరిగినప్రమాదంలో కుడిచేయి దెబ్బతిన్నది. సక్రియ రంగంలో యువదళిలేకరిగా పనిచేశారు. ఇంతకాలం సికింద్రాబాద్‌లో రక్షణ మంత్రిత్వశాఖ పౌరసంబంధ అధికారిగా పనిచేశారు.

17 మంది మృతి

(1వ పేజీ తరువాయి)

దగా మరమ్మతులకై 8 కుటుంబాలను ఖాళీ చేయించారు. నేటి ఉదయం ఈ భవనంమూలగా మిగిలా నాలుగిటిలో పిల్లల సభ్యుల జీవితాలు ప్రమాదానికి గురైనాయి.

ఫైర్ బ్రిగేడ్ అధికారులు సిబ్బంది, హోంగార్డులు సహాయక చర్యలను జరుపుతున్నారు.

బొంబాయి పి.సి.సి. అధ్యక్షులు రజనీ పటేల్ పి.సి.సి. ఎక్షన ఈ ప్రమాదంలో మరణించినవారి కుటుంబాలకు తక్షణ సహాయంగా పదివేల రూపాయల విరాళాన్ని ప్రకటించారు. ఉదయం ఎనిమిదిగంటల ప్రాంతంలో ఈ ప్రమాదం జరిగింది. ప్రభుత్వం అజమాయిషీలో కల ఇండ్ల మరమ్మతులోస్తే ఇటీవలనే ఈ భవనం మరమ్మతు పనులు చేసింది.

ఈ భవనం యజమాని కుమారుడు హారూన్ అబ్దుల్‌లతీఫ్ పత్రికల వారితో మాట్లాడుతూ 1973లో దీని మరమ్మతు పనులు ప్రారంభించామని మందకొడిగా పని జరుగుతున్నదని తెలిపారు.

గుట్టుచప్పుడుకాకుండా విషప్రయోగం చేయడానికి సి.ఐ.ఏ. సాధన సంపత్తి

వాషింగ్టన్, సెప్టెంబర్ 19 (ఎ.పి) కాలకూట విషంవంటి విష పదార్థాలను, ఈషాణాలను గుట్టుచప్పుడు కాకుండా ప్రయోగించడానికి సుసన్నద్ధమైన పరికరాలను కనుగొని ఉత్పత్తి చేయడానికై అమెరికా గూఢచారి సంస్థ సి.ఐ.ఏ. ఇంతవరకు 30లక్షల డాలర్లు వ్యయం చేసిందని ఈ సంస్థ డైరెక్టర్ విలియమ్ కాల్బీ నేడు అమెరికా సెనేట్ ఉపసంఘానికి ఇచ్చిన వాఙ్మూలంలో తెలియజేశారు.

విషంపూసిన సూదులను ప్రయోగించే పిస్తాలనుకూడా తయారుచేశామని ఈ సూదితాకితే క్షణంలో విషమెక్కి మరణిస్తారని శవపరీక్ష చేసినాకూడా ఈ విషం గురించి తెలుసుకోలేమనీ చాలామైన చెక్కం హాస్పిటల్‌లోనే కూడా కానరాదనీ ఆయన చెప్పారు.

సి. ఐ. ఏ. ఏజంట్లు అవసరమైనప్పుడు ఆత్మహత్య చేసుకోవడానికి పెన్సిల్ ఉన్న కాప్సుల్ మింగేవారనీ రెండవ ప్రపంచ యుద్ధకాలంలో దీనికిబదులు పరేరైన విషం కనిపెట్టడానికి పరిశోధనలు ప్రారంభించామని ఆయన చెప్పారు.

అయితే వేలాదిమంది ప్రజలను చంపడానికి చారినంత విషాన్ని ఎందుకు నిల్వచేశారని ఉపసంఘం చైర్మన్ ఫ్రాంక్‌చర్చ్ అడిగిన ప్రశ్నకు సి.ఐ.ఏ. డైరెక్టర్ సమాధానమివ్వలేకపోయారు.

ఈ విషపదార్థాలను ధ్వంసంచేసెయ్యాలని ప్రెసిడెంట్ ఉత్తర్వు జారీచేసినదగుదవాలకూడా ఈ ఉత్పత్తి చేయడానికై సి.ఐ.ఏ. ఇంతవరకు 30లక్షల డాలర్లు వ్యయం చేసిందని ఈ సంస్థ డైరెక్టర్ విలియమ్ కాల్బీ నేడు అమెరికా సెనేట్ ఉపసంఘానికి ఇచ్చిన వాఙ్మూలంలో తెలియజేశారు.

విషంపూసిన సూదులను ప్రయోగించే పిస్తాలనుకూడా తయారుచేశామని ఈ సూదితాకితే క్షణంలో విషమెక్కి మరణిస్తారని శవపరీక్ష చేసినాకూడా ఈ విషం గురించి తెలుసుకోలేమనీ చాలామైన చెక్కం హాస్పిటల్‌లోనే కూడా కానరాదనీ ఆయన చెప్పారు.

సి. ఐ. ఏ. ఏజంట్లు అవసరమైనప్పుడు ఆత్మహత్య చేసుకోవడానికి పెన్సిల్ ఉన్న కాప్సుల్ మింగేవారనీ రెండవ ప్రపంచ యుద్ధకాలంలో దీనికిబదులు పరేరైన విషం కనిపెట్టడానికి పరిశోధనలు ప్రారంభించామని ఆయన చెప్పారు.

అయితే వేలాదిమంది ప్రజలను చంపడానికి చారినంత విషాన్ని ఎందుకు నిల్వచేశారని ఉపసంఘం చైర్మన్ ఫ్రాంక్‌చర్చ్ అడిగిన ప్రశ్నకు సి.ఐ.ఏ. డైరెక్టర్ సమాధానమివ్వలేకపోయారు.

ఈ విషపదార్థాలను ధ్వంసంచేసెయ్యాలని ప్రెసిడెంట్ ఉత్తర్వు జారీచేసినదగుదవాలకూడా ఈ ఉత్పత్తి చేయడానికై సి.ఐ.ఏ. ఇంతవరకు 30లక్షల డాలర్లు వ్యయం చేసిందని ఈ సంస్థ డైరెక్టర్ విలియమ్ కాల్బీ నేడు అమెరికా సెనేట్ ఉపసంఘానికి ఇచ్చిన వాఙ్మూలంలో తెలియజేశారు.

విషంపూసిన సూదులను ప్రయోగించే పిస్తాలనుకూడా తయారుచేశామని ఈ సూదితాకితే క్షణంలో విషమెక్కి మరణిస్తారని శవపరీక్ష చేసినాకూడా ఈ విషం గురించి తెలుసుకోలేమనీ చాలామైన చెక్కం హాస్పిటల్‌లోనే కూడా కానరాదనీ ఆయన చెప్పారు.

సి. ఐ. ఏ. ఏజంట్లు అవసరమైనప్పుడు ఆత్మహత్య చేసుకోవడానికి పెన్సిల్ ఉన్న కాప్సుల్ మింగేవారనీ రెండవ ప్రపంచ యుద్ధకాలంలో దీనికిబదులు పరేరైన విషం కనిపెట్టడానికి పరిశోధనలు ప్రారంభించామని ఆయన చెప్పారు.

అయితే వేలాదిమంది ప్రజలను చంపడానికి చారినంత విషాన్ని ఎందుకు నిల్వచేశారని ఉపసంఘం

నిజామాబాదుజిల్లాలో శిక్షణ పొందిన అధ్యాపకులకొరత

(ఆంధ్రభూమి విలేకరి)

నిజామాబాద్, సెప్టెంబర్ 19

నూతన బోధనపద్ధతులో శిక్షణకై ఇటీవల ఇక్కడ ఏర్పాటయిన ఉపాధ్యాయుల శిబిరానికిరాష్ట్రవిద్యాశాఖమంత్రి శ్రీ ఎమ్. వి కృష్ణారావు ప్రారంభోత్సవం చేసారు.

జిల్లాపరిషత్ అధ్యక్షులు శ్రీ కె. ఆర్. రాజారెడ్డి ప్రారంభోత్సవ సభకు అధ్యక్షత వహిస్తూ డిప్రెస్డ్ లేకుండా విద్యార్థులను ఎరిక్షలకు పంపే పద్ధతి తమ జిల్లాలో సమర్థవంతంగా అమలు జరుగుతున్నదనీ దీనివల్ల ప్రయోజనం కూడా సమకూరుతున్నదనీ చెప్పారు.

ఈ జిల్లాలో పనిచేస్తున్న ఉపాధ్యాయుల్లో చెప్పుకోదగ్గ మంది ఇంతవరకు శిక్షణ పొందలేదనీ వారికి శిక్షణ నిప్పవాళ్లకి ఏర్పాట్లు చేయడం అవసరమనీ శ్రీ రాజారెడ్డి అన్నారు. ఈ సభలో జిల్లా కలెక్టర్ శ్రీ ప్రతాప్‌కిరణ్, పార్లమెంటు సభ్యుడు శ్రీ రామగోపాల్‌రెడ్డి, పాల్గొన్నారు,

ఇక్కడ మూడు రోజులపాటు ఏర్పాటు చేసిన ఈ శిక్షణ శిబిరాన్ని జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ డి. వి. ఎబ్బారావు నిర్వహించారు. మొదటి రోజు ఉదయం విద్యా విషయాలపై ఏర్పరచిన చర్చాగోష్ఠి కార్యక్రమానికి జిల్లాపరిషత్ సహాయ కార్యదర్శి శ్రీ నాగేశ్వరశర్మ ప్రారంభోత్సవంచేశారు.

రాష్ట్ర విద్యా పరిశోధన శిక్షణా మండలి డైరెక్టరు శ్రీ గోపీనాథ్ విద్యా ప్రగతిగురించి ఉపన్యసించారు. పాఠశాలల గెజిటెడ్ ఇన్‌స్పెక్టర్ శ్రీ సుధ్రి హృణ్యాం వందనసమర్పణ చేశారు.

రెండవరోజు జరిగిన చర్చాగోష్ఠిలో రాష్ట్ర విద్యా పరిశోధన శిక్షణమండలి అధికారులు శ్రీ సత్యనారాయణ శ్రీ వివేకానందం, శ్రీ గోవర్ధనరావు, శ్రీ జి. కృష్ణారావు బోధన పద్ధతులను గురించి చెప్పారు. పాఠ్యక్రమం ఏర్పాటుచేసిన సమూన పాఠాల కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆంగ్లోపన్యాసకులు శ్రీ కె. మోహన్‌రావు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీ దత్తాత్రేయ పాఠాలను బోధించారు. చివరిరోజు బోధనా విషయాలపై చర్చలు జరిపి నూతనమూల్యాంకన పద్ధతులను బోధించారు.

పంచాయత్‌రాజ్ టీచర్లకు కుటుంబ సంక్షేమ పథకం వర్తింపు

ప్రభుత్వ స్పష్టీకరణపై సమాఖ్య నాయకుల హర్షం

హైదరాబాద్, సెప్టెంబర్ 19 (పి.టి.ఐ)

జిల్లా పరిషత్తులు పంచాయత్ సమితులు, మునిసిపాలిటీలలో పనిచేసే ఉపాధ్యాయులకు రాష్ట్ర ఉద్యోగుల కుటుంబ సంక్షేమనిధి పథకం వర్తించుటుందని ప్రభుత్వం స్పష్టంచేయడం 1975 ఆగస్టు నుండి ఈ సంస్థల యాజమాన్యం ఉపాధ్యాయులనుండి ఈ పథకాలకై విరాళాలను వసూలు చేయాలని ఆదేశించడం హర్షణీయమైన విషయమని ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయుల సమాఖ్య విజయవాడ అధ్యక్షులు పిదానపరిషత్తు సభ్యులు మరుపు బాలకృష్ణమ్మ ప్రధాన కార్యదర్శి సింగరాజు రామకృష్ణయ్య, డి. శివరామరాజు ఒక ప్రకటనలో తెలియచేశారు.

1974 అక్టోబర్ 24వ తేదీనుండి అమలులోకివచ్చిన ఈ పథకాన్ని అనుసరించి కనీసం రెండు సంవత్సరాలు సర్వీసును పూర్తిచేసిన ఉద్యోగి సర్వీసులో ఉండగా మరణిస్తే వారిపుటుంబానికి పథకమొత్తంగా ఎదిపేల రూపాయలను ఇస్తారు.

ప్రభుత్వం అమలుపరచుచున్న ఈ సంక్షేమ చర్య అభినందనీయమైన ఎయిడెడ్ విద్యాసంస్థలలోని ఉపాధ్యాయులకు ఇతర సిబ్బందికి ఈ పథకాన్ని వర్తింపచేస్తే బాగుంటుందని వారి సంఖ్య స్వల్పమేనని వీరు కోరారు. వీరిని కూడా కుటుంబ సంక్షేమనిధి పథకం పరిధిలోకి తీసుకొనవలసిన సూచించారు.

అమెరికన్ కాంట్రాక్టర్లకు హెచ్చరిక

వాషింగ్టన్, సెప్టెంబర్ 19 (ఎ.పి.)

పరోక్షంగా కంట్రాక్టులు పొందడానికి కొందరు అమెరికన్లు అక్కడి అధికారులకు లంచాలు ఇచ్చే ఎత్తులని అమెరికా రాజకీయ సైనిక వ్యవహారాల తాత్కాలిక డైరెక్టర్ థామస్ స్టార్స్ ఖండించారు అటువంటివారిని ఏవిధేశీ ప్రభుత్వమైన విచారించే పక్షంలో వారికి అమెరికా ప్రభుత్వ సహాయం ఇవ్వబోదనికూడా ఆయన హెచ్చరించారు.

ప్రత్యక్షంగా లేదా దళారుల ద్వారా విదేశీ అధికారులకు లంచాలు సమర్పించడం కూడ నేరమని ఆయన పేర్కొన్నారు.

చెకోస్లావేకియా చిత్రోత్సవాలు ప్రారంభం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 19 (యు.ఎన్.ఐ)

వారంరోజులపాటు ఇక్కడజరిగే చెకోస్లావేకియా చలనచిత్రోత్సవాలకు కేంద్ర సమాచార ప్రసారశాఖమంత్రి శ్రీ వి. సి. శుక్లా నేడు ప్రారంభోత్సవం చేశారు.

అధిక వర్షాలవల్ల పంటలకు నష్టం

కొత్తగూడెం, సెప్టెంబర్ 19

ఇటీవలి వర్షాలు గోదావరి వరదల కారణంగా బూర్గంపాడు ప్రాంతంలో రెండువేలఎకరాలలోపల, పెసలు,నువ్వుల పంటలు దెబ్బతిన్నాయి. అయిదువందల ఎకరాలలో మెరప తోటలుకూడా దెబ్బతిన్నాయి.

అక్టోబర్ 1న రాష్ట్ర మంత్రి మండలి సమావేశం

హైదరాబాద్, సెప్టెంబర్ 19

అక్టోబర్ మొదటి తేదీ ఉదయం 11 గంటలకు చీఫ్‌సెక్రటేరియట్‌లోని కాబినెట్ హాలులో రాష్ట్ర మంత్రి మండలి సమావేశం జరుగుతుంది.

ఆర్. టి. సి. హరిజన సిబ్బంది సంఘం

హైదరాబాద్, సెప్టెంబర్ 19

ఆర్. టి. సి. లో పనిచేస్తున్న హరిజన సిబ్బంది సంఘం నూతన కార్యవర్గ సభ్యులుగా ఈ క్రిందివారు ఎన్నికైనారు.

శాసనసభ్యులు జి. ఈశ్వర్ (అధ్యక్షులు) శ్రీయుతులు ఎస్. రాజేశ్వరరావు (ఉపాధ్యక్షులు) ఎస్. బి. నాగయ్య (ప్రధాన కార్యదర్శి) ఎం. మల్లప్ప (సంయుక్త కార్యదర్శి) శంకర్, నరసింహ, రాజేశ్వరయం. నర్సింహ, కె. బాలయ్య (అర్గనైజింగ్ కార్యదర్శులు) సి. సత్యనారాయణ (కోశాధికారి) మరో 12 మంది కార్యనిర్వాహకవర్గసభ్యులు.

నల్లగొండలో కేంద్ర గ్రామీణ విద్యుత్‌సంస్థ అధికారుల పర్యటన

నల్లగొండ, సెప్టెంబర్ 19

రామన్నపేట తాలూకాలోని యాదాద్రి గ్రామాలలో అరవైఒక్కలక్షల ఇరవై రెండు రూపాయల వ్యయంతో ఎనిమిదిపందల వ్యవసాయ బావులకు అరవై పారిశ్రామిక విభాగాలకు మూడు వేల మూడువందల యాభై యితర ప్రయోజనాలకు సామూహిక పథకంలో విద్యుత్సరఫరాచేసే అవకాశాలనుగురించి కేంద్ర గ్రామీణ విద్యుత్ సంస్థ అధికారబృందం ఇటీవలశ్రీ సి. యం. కె. రావు నాయకత్వంలో జిల్లా అధికారులతోను ప్రజా ప్రతినిధులతోను ఇక్కడ చర్చలు జరిపారు. మునిఎంపల,తుమ్మలగూడెం, దాచారం, అంజిపురం, హెత్కూరు గ్రామాలను ఈ బృందం సందర్శించి అక్కడ సీటీ పాడుదలకలకిని తదితర విషయాలను పరిశీలించి అక్కడ ఈ సామూహిక పథకాన్ని ప్రవేశపెడతారు.

ఈ పథకాల లక్ష్యాలను వివరిస్తూ శ్రీరావు భూగర్భజలాలను వెలికి తీయడానికి కరెంటు మోటార్లు కొనుక్కోవడానికి రైతులకు తగిన రుణసౌకర్యాలు కల్పించాలని సూచించారు.

జిల్లాకలెక్టర్ శ్రీ పి. వి. విలియమ్స్ జిల్లాపరిషత్ అధ్యక్షులు శ్రీ కె. రంగారెడ్డి విధానపరిషత్ సభ్యుడు శ్రీ రామకృష్ణారెడ్డి శాసనసభ్యుడు శ్రీ పి. రాజరత్నం మోత్కూరు ఎంపాయతీ సమితి అధ్యక్షులు శ్రీ రామచంద్రారెడ్డి జిల్లా కాంగ్రెస్‌కమిటీ కార్యదర్శి శ్రీ నరసింహారావు, జిల్లా అధికారులబృందం ఈ సమావేశంలో పాల్గొన్నారు.

పంచాయతీ పరిషత్తు పనుల కార్యక్రమం సమీక్షకై రాష్ట్రస్థాయికమిటీ ఏర్పాటు

హైదరాబాద్, సెప్టెంబర్ 19

న్యూఢిల్లీలోని అఖిలభారత పంచాయతీ పరిషత్తు సూచించినపనుల కార్యక్రమం అమలులో జరుగుచున్న లోపాలను సమీక్షించడానికై 51 మంది సభ్యులతో రాష్ట్రస్థాయికమిటీ ఒకటి ఏర్పాటయినది. జిల్లా స్థాయి, పంచాయతీ స్థాయిలో ఏర్పాటయిన పరిపాలకమిటీల కార్యక్రమాలపనితీరు కూడా ఇది సమీక్షిస్తుంది.

రాష్ట్రపంచాయతీరాజ్ మంత్రి శ్రీ ఎల్. లక్ష్మణదాస్ ఈ కమిటీకి అధ్యక్షులు అదేశాఖ కార్యదర్శి శ్రీ ఎస్. కె. సేర్ సభ్యులుగాను కార్యదర్శిగాను వ్యవహరిస్తారు.

ముఖ్యమంత్రి కార్యదర్శి శ్రీ ఎస్.ఆర్. రావుసాహెబ్, నాంపికసంక్షేమశాఖకార్యదర్శి శ్రీ పి.శివశంకరం, పంచాయతీ రాజ్ శాఖ ఉపకార్యదర్శి శ్రీ టి. నాగిరెడ్డి, సమాచార పౌరసంబంధాలశాఖ డైరెక్టర్ శ్రీమతి శ్రీ రాజ్యంసిన్హా, ఎ.పి. సి.సి. అధ్యక్షులు శ్రీ పి. వెంకటనారాయణ, ప్రధానకార్యదర్శి శ్రీ టి.వాడ్యగేవారి, రాష్ట్ర పంచాయతీరాజ్ పరిషత్ అధ్యక్షులు శ్రీ ఎస్. యతిరాజారావులోకోపాటు ప్రముఖులు పి. రాజశేఖరం, రాజాసాగినీల రామరాజు, అల్లూరి బాపిరాజు, ఎస్. బి. పి. బి. కె. సత్యనారాయణరావు, పి. కోటేశ్వరరావు, కె వెంగళరెడ్డి, పి. చెంచయ్య, ఎం. గోపాలకృష్ణారెడ్డి, వి. రామస్వామిరెడ్డి, ఎస్. సూర్యనారాయణ రెడ్డి, ఎం. లక్ష్మీకాంతరెడ్డి, జి. నర్సిరెడ్డి, కె.కె. రెడ్డి, ఎం. భోజరెడ్డి, పి. నరసింహారెడ్డి, కె.ఆర్. రాజారెడ్డి, జి. నరసింహారెడ్డి, వి. శ్రీనివాసరావు, ఆర్. భువనచంద్రరెడ్డి, బి. జనార్దనరెడ్డి, కె. రంగారెడ్డి, (అంతా జిల్లాపరిషత్తుల అధ్యక్షులు) పి. శ్రీకృష్ణ, ఎస్. శ్రీనివాసులు రెడ్డి, జి. ఈశ్వర్, వి.పి. రాఘవాచారి, శ్రీమతి కృష్ణవేణి సంజీవయ్య, సి. వి. కృష్ణారావు, కె. భీమారావు, (అంతా శాసన సభ్యులు) పుతుంబాక శ్రీరాములు, అమరనాథరెడ్డి, ఎస్. వెంకటేశ్వర చౌదరి (అంతా పంచాయతీ సమితుల అధ్యక్షులు) కె. కొండలరావు (ఖమ్మం జిల్లా పరిషత్ మాజీ అధ్యక్షులు) టి. మునెయ్య, శ్రీమతి చెన్నుపాటి విద్య, ఎస్. వి. ఎస్. ప్రసాదరావు (ఆకాశవాణి) దేవులపల్లి రామానుజరావు (సాహిత్య అకాడమి కార్యదర్శి) నవాబ్ ఖాన్ (రాష్ట్ర ఐ. ఎస్. టి. యు. సి అధ్యక్షులు) ప్రొఫెసర్ ఎస్. పి. రంగారావు (ఉస్మానియా యూనివర్సిటీ) డాక్టర్ కె. శివయ్య (ఆంధ్రయూనివర్సిటీ) డాక్టర్ కమలనాథన్ (శ్రీ వేంకటేశ్వర వేద విద్యాలయం) ఎం. ఎ. నాయుడు యీ కమిటీ సభ్యులు.

వరదబాధితులకు తపాలాసిబ్బంది సంతాపం

హైదరాబాద్, సెప్టెంబర్ 19

టెలిగ్రాఫ్ ఇంజనీరింగ్ మూడవ తరగతి ఉద్యోగుల జాతీయ సంఘానికి చెందిన హైదరాబాదు జిల్లా శాఖ టీహార్‌లోని వరదబాధితులకు ప్రత్యేకంగా వరదకు గురయిన తంతితపాలా ఉద్యోగులకు తన ప్రగాఢ సంతాపాన్ని నిన్న ప్రకటించినది.

టీహార్‌లో వరదకు గురియైన తంతి తపాలా ఉద్యోగులకు రెండువేలరూపాయల్ని అడ్వాన్సుగా ఇవ్వాలని నిన్న ముగిసిన రెండురోజుల సమావేశంలో తంతి శాఖ ఉద్యోగులు తంతి తపాలాశాఖ అధికారులకు విజ్ఞప్తి చేసారు. వరద బాధితుల సహాయనిధికి తోచిన విరాళం ఇవ్వవలసినదనీ, సభ్యులను వారుకోరారు.

సాంకేతికసిబ్బంది హోదాల హెచ్చింపునకు సూచనలు

సాంకేతిక సిబ్బంది ఉద్యోగ హోదాలలోకొన్ని మార్పులు చేయాలని అఖిల భారత సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ సి. ఇ. కైపాల్ సూచించారు.

జూనియర్ సూపర్ వైజర్లను, 'టెలిఫోన్' గ్రాఫిక్ సూపర్ వైజర్లగాను ఉన్నత స్థాయి సాంకేతిక నిపుణులను, సాంకేతిక సూపర్ వైజర్లగాను నియమించాలనిఆయన సూచించారు.

సాంకేతిక నిపుణుల వేతనాలమార్పును కూడా హెచ్చింపజేయ్యాలని ఆయన అన్నారు.

జిల్లా, డైరెక్టరేట్ స్థాయిలో అవసరమైన సిబ్బంది సమస్యల గురించి హైదరాబాదు జిల్లాశాఖ కార్యదర్శి శ్రీ దయానంద్ ఒక వివేదికలో వివరించారు.

సమావేశంలో శ్రీ సి. హెచ్. బాల్‌రెడ్డి, శ్రీ సి. హెచ్. సురేంద్రనాథ్, శ్రీ మహమ్మద్ జానిమ్, డి శాఖ అహమ్మద్‌అలీ తదితరులు ప్రసంగించారు.

వైద్య పట్టభద్రులు ఏడాదిపాటు గ్రామాలలో పనిచేయాలని నిబంధన

ప్రభుత్వం విధించనున్నట్టు రాష్ట్రఆరోగ్య మంత్రి వెల్లడి

హైదరాబాద్, సెప్టెంబర్ 19 (యు.ఎన్.ఐ)

రాష్ట్రంలో వైద్య పట్టభద్రులు కాదలచిన వారు తప్పనిసరిగా ఒక సంవత్సరం గ్రామీణ ప్రాంతాలలో సేవ చేయవలసి ఉంటుంది.

రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ కె. రాజమల్లు ఈ సమాచారాన్ని నేడు తెలిపారు. ప్రభుత్వం ఈ సంబంధంగా ఒక పథకాన్ని ఏర్పరిచినదనీ, వైద్య విద్యార్థులు ఆస్పత్రులలో ఇంటర్నషిప్‌ను పూర్తి చేసిన తర్వాత వారిని గ్రామీణ ప్రాంతాలలో నియోగించాలనీ వారికి అన్ని సదుపాయాలను సమకూర్చడమే కాక హౌస్ సర్జన్లుగా పని చేసే కాలంలో ఇచ్చే వేతనంకన్నా ఎక్కువ ప్రతిఫలాన్ని చెల్లించుతారని ఆయన వివరించారు.

ఆంధ్రప్రదేశ్‌లో సాలీనా వెయ్యిమంది వైద్య పట్టభద్రులు తయారవుతున్నారని వారు ఏడాదిపాటు గ్రామాలలో సేవ చేసే గ్రామాలలో వైద్య సౌకర్యాలు మెరుగవుతాయని ఆరోగ్యశాఖ మంత్రి అన్నారు.

ప్రాథమిక ఆర

టెక్స్‌టైల్ స్క్రీన్ ప్రింటింగ్ కు
ఫాస్ట్ లాక్వెర్ మరియు అండ్ హెసివ్‌లలో
నాణ్యతపైన ఉన్నత క్వాలిటీ
ప్రముఖ తయారీదారు
డీలర్‌షిప్ / ఏజన్సీలకు
ఆహ్వానం చేస్తున్నాము:
టెక్స్‌టైల్ స్క్రీన్ ప్రింటింగ్ ఏక్సెసరీలు మరియు పెయింట్ డీలర్లకు
సంప్రదించండి :—
పోస్ట్ బ్యాగ్ నెం. 3907, గిర్గాం, (పోస్ట్) బొంబాయి: 400004

హైదరాబాదు టెలిఫోన్ డిస్ట్రిక్ట్

హైదరాబాదు మరియు గుంటూరుల మధ్య చందాదారు నేరుగా డయలింగ్ చేసుకొనే పద్ధతి

19-9-75 తేదీనుంచి హైదరాబాదు మరియు గుంటూరుల మధ్య చందాదారు నేరుగా డయలింగ్ చేసుకొనే సౌకర్యము ప్రారంభం అవుతుంది.

ఎస్. టి. డి. డయలింగ్ కోడ్

హైదరాబాదు నుండి గుంటూరుకు : '97'

గుంటూరు నుండి హైదరాబాదుకు : '92'

హైదరాబాదు చందాదార్లు '97' కు డయల్ చేసి తదుపరి గుంటూరు నెంబరుకు డయల్ చేయాలి. అదే విధంగా గుంటూరు చందాదారు '92' కు డయల్ చేసి తదుపరి హైదరాబాదు నెంబరుకు డయల్ చేయాలి. ఎస్.టి.డి. కోడ్ మరియు టెలిఫోను నెంబరును వెంటవెంటనే డయల్ చేయాలి. అన్ని అంకెలను డయల్ చేసిన తదుపరి మీదడయల్ చేసిన నెంబరు నుండి మాట వినిపించటానికి 10 సెకండ్ల పాటు ఆలస్యం వుంటుంది.

మీటరింగ్:—

ఉదయం 8-00 మరియు రాత్రి 7-00 గంటల మధ్య:—	ప్రతి 6 సెకండ్లకు ఒక లోకల్ కాల్ రిజిస్టరు చేసుకొనబడును.
రాత్రి 7-00 మరియు ఉదయం 8-00 గంటల మధ్య:.	ప్రతి 12 సెకండ్లకు ఒక లోకల్ కాల్ రిజిస్టరు చేసుకొనబడును.

ఎస్. టి. డి. కాల్ పూర్తయిన తదుపరి, చందాదార్లు రెండోసారి రిసీవరును సక్రమంగా ఉంచి ఎస్. టి. డి. డిస్కనెక్ట్ అయిందీ లేనిదీ చెక్ చేసుకోవాలి.

ఏమైనా ఇబ్బంది కల్గిన పక్షంలో వారు '182' (ఎస్.టి.డి. ఫిర్యాదులు) కు రింగ్ చేయవచ్చును.

మాన్యుయల్ ట్రంక్ కాల్ సర్వీసులు యధాతథంగా కొనసాగుతాయి. మరియు చందాదార్లు అట్టి కాల్స్‌ను ఎప్పటివలె '180' నెంబరుపై బుక్ చేసుకొనవచ్చును.

డిస్ట్రిక్ట్ మేనేజర్ టెలిఫోన్స్
హైదరాబాదు

క్రిముల బెడదనుంచి పేరుశనగమొక్క తప్పించు కోవాలంటే శక్తివంతమైన బాయర్ క్రిమిసంహారక మందులు వాడటం తప్పనిసరి -



పేరుశనగ పైరు సంరక్షణ కోసం ఎన్నో ఏళ్ళుగా బాయర్ వారి క్రిమిసంహారక మందులను ప్రబలంగా వాడుతున్నారు.
మీరు కూడా వాటినే వాడాలి.

పీల్చే క్రిముల నుంచి దీర్ఘకాల సంరక్షణ కోసం
మెటాసిస్టాక్స్ (Metasystox®)
పైరును తినేసే, నమిలేసే క్రిముల కోసం
ఫాలిడాల్ డస్ట్ (FOLIDOL® DUST)
లేదా
మెటాసిడ్ (Metacid®50)
లేదా
లెబేసిడ్ (Lebaycid® 1000)

పేరుశనగకు పట్టే క్రిముల బారి నుంచి రక్షించే అమోఘమైన మందులు యివి. ఈ మందులను వాడి మీ పేరుశనగ పైరును సంరక్షించుకోండి.

ఈ క్రిమిసంహారక మందులను, ప్రతి ప్యాక్‌తోనూ యివ్వబడే, వాడు విధానముల పత్రికను చదివి, దాని ప్రకారం జాగ్రత్తగా వాడండి.

వివరాల కోసం మీ దగ్గరలోనున్న డీలర్‌ను కలుసుకోండి.

BAYER® నాణ్యతగల బాయర్
క్రిమిసంహారక మందులు
క్రిములను నిరోధిస్తాయి
పైర్లను సంరక్షిస్తాయి



లింటాస్-4/202 (769)

తెలంగాణా పోరాటానికి సాహితీ దర్పణం

'ప్రజల మనిషి' నవలపై జరిగిన గోష్ఠిలో అళ్వారుస్వామికి వక్తల జోహార్లు

హైదరాబాద్, సెప్టెంబర్ 19

ప్రముఖరచయిత, స్వాతంత్ర్యయోధుడు అయిన పట్టికోట అళ్వారుస్వామి ప్రజల మనిషి నవలలో నైజాం పరిపాలన నాటి సాంఘిక ఆర్థిక స్థితిగతులు చక్కగా ప్రతిబింబిస్తున్నాయనీ, నవలలోని సజీవ భాష ప్రజలకు అతి సన్నిహితమైనదనీ శ్రీ అయల సోమయాజుల నాగేశ్వరరావు అన్నారు. అళ్వారుస్వామి రచన తేలిక, అతను అవలంబించిన మార్గాన్ని ఆయన ప్రశంసించారు. యువభారతి ఆధ్వర్యాన శ్రీకృష్ణదేవరాయ ఆంధ్రభాషానిలయంలో జరిగిన ఈ చర్చాగోష్ఠి కార్యక్రమానికి శ్రీ కె. వి. కామేశ్వరరావు అధ్యక్షత వహించారు. శ్రీ ఎస్వీ ప్రభాకరరావు ప్రసంగిస్తూ నవల ఆద్యంతం అత్యంత ఆత్మీయతతో నడిపిస్తుందని అన్నారు.

"ప్రజల మనిషి" బహుశా అళ్వారుస్వామి స్వీయచరిత్ర కావచ్చునని, అందులోని నాయకుడైన నరసింహం ఈ రచయితే కావచ్చునని అభిప్రాయపడ్డారు. పల్లె వాతావరణాన్ని ఎంతో నేర్పుతో చిత్రించారని అన్నారు.

శ్రీ తాళ్ళపల్లి మురళీధరగౌడు మాట్లాడుతూ ప్రజల సమస్యలను చిత్రిస్తూ ప్రజా ఉద్యమాలకు విలువనిచ్చే నవలలు పదే కాలాలపాటు నిలుస్తాయని అన్నారు. ప్రజల భాషలో వ్రాయబడిన ప్రజల మనిషి, చిల్లరదేవుళ్ళు వంటి నవలలు నవలా సాహిత్యంలోనే కొత్తపుంతలు తొక్కినవని, సంఘంలో మార్పునకు చైతన్యానికి ఇలాంటి నవలలు దోహదం చేస్తాయని ఆయన అన్నారు.

శ్రీ మాడభూషి రంగాచార్యులు ప్రసంగిస్తూ జమీందారీ దమన నీతిని రచయిత బాగా చిత్రించారనీ, ప్రజా ఉద్యమాల్లో తాను స్వయంగా పాల్గొనడం చేత ఆనాటి ఉద్యమాలను కళ్ళకుకట్టినట్టు చిత్రించారని అన్నారు. పాత్రోచిత సంభాషణలను వాడినందుకు రచయిత నైపుణ్యాన్ని, ఔచిత్యాన్ని శ్లాఘించారు.

సామాన్య ప్రజల జీవితాలను పరిశీలించి వ్రాసిన గొప్ప నవల అంటూ శ్రీ ఎస్. నారాయణరెడ్డి సోదాహరణంగా చెప్పారు.

ప్రజలలో చైతన్యం రావాలన్న మనో సంఘర్షణలో వ్రాసిన ఉత్తమ శ్రేణికి చెందిన నవల "ప్రజల మనిషి" అని శ్రీ పి. ఉమామహేశ్వరరావు తమ ప్రసంగంలో పేర్కొన్నారు. ఇంకా శ్రీ ఎస్. వెంకటేశ్వరరావు, శ్రీ జ. కుమారస్వామి నాయుడు, శ్రీ ఎ. రవీంద్ర, శ్రీ ఎం.ఆర్. శ్రీనివాసాచార్య, శ్రీ కె. వి. కామేశ్వరరావు తదితరులు చర్చా గోష్ఠిలో పాల్గొన్నారు.

ముదిగొండ స్కూలులో ఏడవ తరగతి

దేవరకొండ, సెప్టెంబర్ 18

దేవరకొండ తాలూకా ముదిగొండ ఉన్నత ప్రాథమిక పాఠశాలలో సమితి అధ్యక్షుడు శ్రీ పి. పర్వతరెడ్డి ఏడవ తరగతికి ప్రారంభోత్సవం చేశారు. పాఠశాలకు గ్రామస్థుల సహకారంతో ప్రధానోపాధ్యాయుడు శ్రీ పంగ్రబోళ చేస్తున్న సేవలను ఆయన ప్రశంసించారు. పాఠశాలలో ఉపాధ్యాయ సిబ్బందిని హెచ్చించవలసి ఆయన హామీ ఇచ్చారు.

తొలుత సభ్యులు శ్రీ టి. రామశర్మ ప్రసంగిస్తూ బలహీనవర్గాల సంక్షేమ కార్యక్రమాల క్రింద పాఠశాలలో మధ్యాహ్నపు భోజనాలు ఏర్పాటు చేయవలసి నదిగా అధ్యక్షుని కోరారు. జాతి శ్రేయస్సుకై పాఠశాలలో క్రమశిక్షణతో శ్రమించి పనిచేయాలని ఉపాధ్యాయులను కోరారు.

విద్యాశాఖ విస్తరణాధికారి శ్రీ యస్. కృష్ణమూర్తి పాఠశాలల జూనియర్ డిప్యూటీ ఇన్‌స్పెక్టరు శ్రీ యం.ఎ. సత్తార్ ప్రసంగించారు. ఏడవ తరగతి విద్యార్థులకు శ్రీ మదనాచారి నమూనా పాఠాలు బోధించారు.

గ్రామ పంచాయతీ అధ్యక్షుడు శ్రీ టి. నారాయణరెడ్డి అతిథులకు స్వాగతం చెప్పారు.

సదస్సాంతం ఉపాధ్యక్షుడు శ్రీ రుద్రమూర్తి రెడ్డి అధ్యక్షత వహించారు.

సమితి విస్తరణాధికారి శ్రీ యం. ఎ. ఖాన్ ప్రసంగించారు.

ప్రదేశ్ గంగపుత్ర సంఘం ఆహ్వాన కమిటీ

హైదరాబాద్ సెప్టెంబర్ 19

జాంబాగ్‌లోని ప్రదేశ్ గంగపుత్ర సంఘం సమావేశం శ్రీ ఎ. యల్. మల్లయ్య అధ్యక్షతన జరిగింది ఈ సమావేశానికి తొమ్మిది జిల్లాల ప్రతినిధులు కూడా హాజరైనారు. వచ్చేనెల మొదటి వారంలో ప్రదేశ్ సంఘ నాలుగవమహాసభలు జరిపాలని ఈ సమావేశంలో తీర్మానిస్తూ ఆహ్వానకమిటీని ఎన్నుకున్నారు.

అధ్యక్షుడు శ్రీగుంటి కుమారస్వామి (హైదరాబాద్) ఉపాధ్యక్షుడు శ్రీ కె. కొమరయ్య (వరంగల్) శ్రీ మర్రి కొండయ్య (కరీంనగర్) శ్రీ జ. పాండయ్య (ఖమ్మం) ప్రధాన కార్యదర్శి శ్రీ యం. పెదబాబు(హైదరాబాద్) కార్యదర్శి శ్రీ పి. జనయ్య (హైదరాబాదు) సహాయకార్యదర్శి శ్రీ కోటేశ్వరలింగం (మెదక్) కోశాధికారి శ్రీ మంగలిపల్లి సత్యనారాయణ (హైదరాబాదు) పదిహేను మంది సభ్యులను ఎన్నుకున్నారు.

బంగల్‌పేట హరిజన సంఘం

నిర్మల్, సెప్టెంబర్ 19

నిర్మల్‌లోని బంగల్‌పేట హరిజన సంఘం సర్వసభ్య సమావేశం శ్రీ ధర్మపురి నారాయణ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో కార్యవర్గ ఎన్నికలు జరిగాయి.

అధ్యక్షుడు శ్రీ వగిడేల లింగన్న ఉపాధ్యక్షుడు శ్రీ జక్కుల గంగారాం కార్యదర్శి శ్రీ అటుకుల రాములు ఉప కార్యదర్శి శ్రీ పడిగెల రాజేశ్వర్, కోశాధికారి శ్రీ ధర్మపురి నారాయణ మరి పది మంది సలహా సభ్యులు ఎన్నికైనారు.

సంకర జాతి సజ్జ పంటకు తెగులు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 19 (హి.స)

ఈ ఏడాది అనేక రాష్ట్రాలలో సంకర జాతిసజ్జ పంటకు "ఆర్గాట్ గుస్ ఇయర్" అనే తెగులు సోకే ప్రమాదం కలదని కేంద్ర వ్యవసాయ మంత్రిత్వశాఖ హెచ్చరించింది.

హరియానా, ఉత్తరప్రదేశ్ రాజస్థాన్ మహారాష్ట్రాలలో సజ్జపంటకు ఈ తెగులు సోకినట్లు మంత్రిత్వశాఖకు సమాచారం చేరింది. ఈ తెగులు కారణంగా 25 శాతం నుండి 90 శాతం పంట నష్టమయ్యే సూచనలు కనిపిస్తున్నాయి. ఎంత పంట నష్టం అయిందీ, ఇచ్చితంగా అంచనాలు లభించక పోయిన సమారు 20 నుండి 50 కోట్ల రూపాయల పంట నష్టం కావచ్చునని ఆయా రాష్ట్రప్రభుత్వాల సమాచారం వల్ల తెలుస్తున్నది.

పూర్తి యౌవనం పొందండి
పూర్తి అత్యంత సమర్థక విద్యుత్ పరికరాలతో చికిత్స చేయబడును, నరములు బలహీనపడు వెంబడి 30 సం॥ నుండి ప్రఖ్యాతిగాంచిన డాక్టర్ చౌధరి (రిజిస్టర్డ్)ను సంప్రదించి కోల్పోయిన ఆరోగ్యాన్ని పొందండి. రోజుమరచే సమయము: ఉ॥ 9-00 గం॥ నుండి 1-00 వరకు సా॥ 5-00 గం॥ నుండి 8-00 వరకు
రాయల్ డిస్పెన్సరీ
నర్సింగ్ హోమ్ ఎదుట, జాంబాగ్ రోడ్, హైదరాబాదు ఎ. పి.
డిస్పెన్సరీ ఆదివారమురోజు పనిచేయును

ఆరోగ్య సౌభాగ్యములకు మహిళలు ఆధారమగునని ఆరోగ్య, అనారోగ్య పరిస్థితులలో
రోధ్ర
గర్భధారణకు, నిజ ప్రసవమునకు
గర్భరక్షక
నేత్రగుడు మందుకనుగుణ
మాదీఫల రసాయనం
ప్రసవానంతరం బలమునకు, క్షీరవృద్ధికి
సౌభాగ్యశొంఠి
72 సంవత్సరములకు పైగా ప్రసిద్ధిగాంచిన బొమ్మనుండు కేసరి ఔషధాలయం(స్థాపితం)
లిమిటెడ్
మద్రాసు-14
ఏజంట్లు
సీతారామ జనరల్ స్టోర్స్ ఏజన్సీస్
విజయవాడ

పూర్తి విశ్రాంతికి, ఉల్లాసానికి
మా ప్రముఖ మంగుళూరి గణేష్ బీడీలను వాడండి!

మేలైన ముడిపదార్థముల నుండి తయారు చేయబడింది

ఎంతోమంది ఎడ్జిక్యూటివ్ ఆఫీసర్లు వ్యాపారికి మరియు ధరకు గంబంధించి తమకభిమాన పాత్రమైన సిగరెట్లకంటే ఈ బీడీలకే ఎక్కువ ప్రాముఖ్యత ఇస్తున్నారు!

తయారీదార్లు: మంగుళూరి గణేష్ బీడీ వర్క్స్
నినోబారోడ్, బ్రాంచీరోడ్.

డిస్ట్రిబ్యూటర్లు: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పూర్తి తెలంగాణా ప్రాంతానికి (ఖమ్మంజిల్లా కొత్తగూడెం పట్టణం మినహా)

శ్రీ మంగేష్ డిస్ట్రిబ్యూటర్స్

బ్రాంచి చిరునామా:
15-8-311, ఫీల్‌ఖానా,
హైదరాబాద్-12 (ఆం.ప్ర.)

మెయిన్ చిరునామా:
2-2-8, పాన్ బజార్,
సికింద్రాబాద్-3 (ఆం.ప్ర)

రిటైల్ అమ్మకపు ధర: 26 పైసలకు 25 మంగుళూరి గణేష్ బీడీలుగల ఒక చిన్న ప్యాకెట్ లభిస్తుంది!

ఎప్పుడూ ఎక్కువ చెల్లించకండి

గర్భస్రావాలలో గ్రామీణడాక్టర్లకు విశాఖలో శిక్షణ

(ఆంధ్రభూమి విలేకరి)

విశాఖపట్టణం, సెప్టెంబర్ 18

గర్భస్రావం చేయించడంలో గ్రామీణ ప్రాంతాలకు చెందిన డాక్టర్లకు ఇక్కడి కింగ్ జార్జి ఆసుపత్రిలో శిక్షణ కోసం పంపించారు. జిల్లాలోని తాలూకా ఆసుపత్రులలో కూడా వైద్యరీత్యా గర్భస్రావం చేసే పద్ధతిని ప్రవేశ పెట్టేందుకై ఈ చర్య తీసుకొన్నారు.

విశాఖపట్టణంలోని కింగ్ జార్జి, విక్టోరియా ఆసుపత్రులలో వైద్యరీత్యా గర్భస్రావం చేసే పద్ధతి ఉన్నది. కుటుంబ నియంత్రణ శస్త్రచికిత్స చేయించుకున్నవారికి తరిగి పిల్లలు పుట్టేందుకు కె. జి. ఆసుపత్రిలో శస్త్రచికిత్స చేస్తారని జిల్లా వైద్య ఆరోగ్య అధికారి శ్రీ బి. రామమూర్తి చెప్పారు.

గత సోమవారం కుటుంబ సంక్షేమ నియంత్రణ కార్యక్రమాల మాసాన్ని ప్రారంభించామని, ఈ నెలలో మొత్తం 25 వంతల కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేయాలని, లక్ష నిరోధాలు పంచి పెట్టాలని లక్ష్యంగా పెట్టుకొన్నామని ఆయన చెప్పారు.

"విరించి"కి సన్మానం

నరసాపురపేట, సెప్టెంబర్ 19

కామిశెట్టిపల్లిలో ప్రాథమికోన్నత పాఠశాల ఆవరణలో శ్రీ ఎం. రంగకృష్ణమాచార్యులు "విరించి"కి ఘనముగా సన్మానము జరిగింది. శ్రీ కె. నారాయణరావు పట్టాభి ఆయనను పరిచయముచేయగా శ్రీ రంగకృష్ణమాచార్య కార్యకర్తగా మెదక్ జిల్లాలో సాహితీ వికాసమును బోధించేస్తూ సంస్కృతాంధ్రమములో వివిధ ప్రక్రియలలో పరిహారగ్రంథములు రచించారని చెప్పారు.

తర్వాత విరించి తమ రచనలలో నుండి రసవత్తరఘట్టములను శ్రావ్యముగా పఠించి వినిపించారు. ముఖ్యముగా ఇటీవల ఘనత్యుద్రించిన గురుభక్తి కావ్యములోని కొన్ని భాగములను, ప్రధాని వింతి ఆర్థిక సూత్రములను వస్తువుగా స్వీకరించి భగవద్గీతపై రచించిన "ఇందిరాగీత"ను కవితనీ వినిపించారు. అర్థసూట పదహార్లు, సూతన పద్యములు సమర్పించి ఆయనను సన్మానించారు. శ్రీనారాయణరావు పంచన సమర్పణతో సభ సమాప్తమైనది.

కేవలం పదిరోజుల్లోనే మీరొక చిన్న తరహా పరిశ్రమని స్థాపించవచ్చు



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక సంస్థవారి "స్వల్పఋణాల పథకం" క్రింద—

రు 5,000 నుంచి 10,000 వరకూ
మీకు ఋణ సహాయం లభిస్తుంది
ఆంధ్రప్రదేశ్‌లోని గ్రామీణప్రాంతాల్లో ఎక్కడైనా సరే కావల్సిన యంత్రసామాగ్రికయ్యే ఖర్చు 80 నుంచి 85 శాతము వరకూ - తేలిక వాయిదాలలో - తక్కువ వడ్డీమీద తీర్చే పద్ధతుల్లో ఋణం పొందవచ్చు
వడ్డీ సంవత్సరానికి కేవలం 9 శాతం మాత్రమే!
మీకి ఆర్థిక సహాయం-దరఖాస్తు పెట్టుకొన్న పదిరోజుల్లో లభిస్తుంది
దరఖాస్తు పెట్టుకోండి... చాలు!
మంజూరుచేయించటం, ఆ మొత్తమును ముట్టజెప్పటం, ఉత్పత్తిదారులను పరిచయం చేయటం - అన్ని విషయాల్లోనూ మా సహాయం మీకు లభిస్తుంది దరఖాస్తు నింపటంలో కూడా మా అధికారులని సంప్రదించవచ్చు. మీకు తోడ్పడటం కోసం - మా పద్ధతుల్ని సులభతరం చేసేం. మీ జిల్లాలోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక సంస్థ వారి డెవలప్‌మెంటు అధికారినిగానీ మీకు దగ్గర్లోనున్న పరిశ్రమల విస్తరణాధికారినిగానీ కలుసుకోండి వారివద్దనున్న పథకాల నమూనాలను మీరు ఉపయోగించుకోవచ్చు
రోటరీ సూ మెషిన్లు, నిట్టింగు, లేతమిషన్ వర్క్ షాపులుగానీ, ఎంబ్రాయిడరీగానీ, సిల్క్ స్క్రీనింగ్ షాపులుగానీ - ఏవైనాసరే.
ఆలోచించుకోండి! కేవలం పదిరోజుల్లో మీరూ ఒక పరిశ్రమను ఏర్పరుచుకుంటారు.

మిగతా వివరాలకు ఈ క్రింది అడ్రసుకు వ్రాయండి, ఆఫీసు :
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక సంస్థ,
5-9-194, విభాగ్ ఆఫీసెస్, పోస్టుబాక్సు నెంబరు : 165 హైదరాబాద్ - 500 001
బ్రాంచీలు : 30-15-67 డాబాగా గార్డెన్స్, పోస్టుబాక్సు నెంబరు. 75, విశాఖపట్టణం
543, బాలాజీ కాలనీ, తిరుపతి
3-1-46, అలంకార్ టాకీసు ఎదురుగా, కాకతీయకాలనీ, హనుమకొండ, వరంగల్ జిల్లా
29-19-20, దోర్నకల్, మిషన్ రోడ్డు, సూర్యారావుపేట, విజయవాడ.
APSFINC
FDS APSFINC 752

ఇది కేవలం ఆంధ్రప్రదేశ్‌లోని వెనకబడిన జిల్లాలకు మాత్రమే వర్తిస్తుంది.

కలర్ ల్యాబ్‌తో సర్వసమగ్రంగా అన్నపూర్ణా స్టూడియో అభివృద్ధి

రెండేళ్లలో విస్తరణ పూరిచేయనున్నట్టు అక్కినేని నాగేశ్వరరావు ప్రకటన

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, సెప్టెంబర్ 19

తొలుత రెండే షూటింగ్ ఫ్లోర్లతో చిన్నగా రూపొందించాలనుకున్న అన్నపూర్ణా ఫిలిం స్టుడియోను ఎనిమిది ఫ్లోర్లు, కలర్ లేబొరేటరీ, ఎడిటింగ్, రికార్డింగ్, ప్రొజెక్షన్ థియేటర్లతో పాటుసర్వసమగ్రమైన ఆధునాతన స్టుడియోగా వృద్ధిపరచడానికి శ్రీ అక్కినేని నాగేశ్వరరావు ఇప్పుడు నిర్ణయించారు.

రేపటికి 51 సంవత్సరాలు పూర్తిచేసుకుని 52 సంవత్సరంలో అడుగుపెడుతున్న సందర్భంలో శ్రీ నాగేశ్వరరావు నిన్న తమ నివాస గృహంలో పత్రికా విలేకరుల గోష్ఠిని ఏర్పాటుచేసి రెండేళ్ళలో అంటే 1976 సంవత్సరాంతంనాటికి ఈ స్టూడియో సముదాయం సిద్ధం కాగలదని చెప్పారు. 60 లక్షల రూపాయల వ్యయ మయ్యే కలర్ లేబొరేటరీ సముదాయం నిర్మాణంలో సుప్రసిద్ధ దర్శక నిర్మాత శ్రీ యల్. వి. ప్రసాద్ తమకు భాగస్వామిగా ఉంటున్నారని కూడా ఆయన తెలిపారు. దీనికోసం 20 లక్షల రూపాయలు పెలువచేసే యంత్ర సామగ్రి దిగుమతి చేసుకోవలసి ఉంటుంది. ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు, ఆర్థిక సమాచార శాఖల మంత్రి శ్రీ పిడతల రంగారెడ్డి కేంద్ర ప్రభుత్వంలో తమ పలుకుబడిని ఉపయోగించి దిగుమతి పర్మిట్లు సత్వరంగా జరిగేట్టు చూడటానికి హామీ ఇచ్చారని నాగేశ్వరరావు వెల్లడించారు.

ఇతర నిర్మాతలకు అవకాశం

శ్రీ నాగేశ్వరరావు పత్రికల వారిని బంజారా హిల్స్‌లోని స్టూడియో స్థలానికి తీసుకువెళ్లి చూపించారు. మొదట అనుకున్నట్టు రెండు ఫ్లోర్లు జనవరి నాటికి సిద్ధమవుతాయి. సంక్రాంతి నాడో, ఓ రెండు మూడు రోజుల ముందో ప్రారంభోత్సవం జరగవచ్చు. ఈ రెండు ఫ్లోర్ల స్టూడియోకు 34 లక్షల 50 వేలు ఖర్చవుతుందని అంచనా. దీనిలో 25 లక్షలు ప్రభుత్వం రుణంగా ఇస్తుంది. ఇప్పటికి సుమారు ఏడెనిమిది లక్షలు ఖర్చుచేశామని, ఇంకా ప్రభుత్వం నుండి రుణ మొత్తాన్ని తీసుకోలేదని నాగేశ్వరరావు చెప్పారు. ఈ స్టూడియోలో జగపతి వారి "బంగారు బొమ్మలు" చిత్రంతో షూటింగ్ కార్యక్రమాలు ప్రారంభమవుతాయని. సురేష్ రామానాయుడు "సెక్రెటరీ" చిత్రం షూటింగ్ కూడా జనవరిలో ప్రారంభం కాగలదని ఆయన తెలిపారు. 1976 ఏప్రిల్ నాటికి స్టూడియోలో ఇతర నిర్మాతల చిత్రాల నిర్మాణానికికూడా అవకాశం ఏర్పడగలదని మరో రెండు ఫ్లోర్లు సిద్ధం కాగలవని ఆయన అన్నారు.

1977 చివరికి మొత్తం 8 ఫ్లోర్లు సిద్ధమవుతాయి. ఈ సముదాయానికి 90 లక్షల రూపాయలు ఖర్చు పుతుందని అంచనా. దీని నిర్మాణం పూర్తయినాక ఫిలిమ్ నిర్మాణానికి సంబంధించిన ఏ పని కోసం బయటికి వెళ్ళవలసిన అవసరం ఉండదని శ్రీ నాగేశ్వరరావు అన్నారు.

జలాశయం, జలపాతం

ఈ స్టూడియో కోసం కేటాయించిన 22 ఎకరాలలో ఏడెకరాల భాగంలో ఫ్లోర్ల నిర్మాణం జరుగుతుంది. ఒకటవ ఫ్లోరు మూడంతస్తుల సెట్టు నిర్మాణానికి కూడా వీలైనంత పెరదిగా నిర్మిస్తున్నారు. ఫ్లోర్లన్నీ సమాంతరంగా రెండువరుసలలో నిర్మిస్తారు. మధ్యన పాటల చిత్రీకరణకు వీలుగా బృందావన్ గార్డెన్ మాదిరి ఫౌంటెన్‌లు ఏర్పాటు చేయబోతున్నారు. దిగువన మరో ఏడెకరాల స్థలాన్ని కలర్ లేబొరేటరీ, ఫోటోల్లు నిర్మించడానికి కేటాయించారు. మధ్యలో సుమారు ఎనిమిది ఎకరాలు ఎత్తుపల్లాలతో, పెదపెదగుండ్లతో నిండి ఉన్నది. దానిలో అక్కడక్కడ కాలేజీలు, ఒక ప్రక్క ఆఫీసు భవనం నిర్మించడానికి తప్ప ఇంకే నిర్మాణాలకు వీలులేనందుకు ఒక కృత్రిమ జలపాతాన్ని సృష్టించడానికి సంకల్పించారు. గుట్టదిగువన జలాశయాన్ని నిర్మిస్తున్నారు. ఆనీటిని పైన గుండ్లనుండికి పంపుచేసి జలపాతంగా మారుస్తారు. జలాశయంలో నౌకా విహార దృశ్యాల చిత్రీకరణకు కూడా ఏర్పాట్లు చేస్తున్నారు.

స్టూడియో ఆర్థికాంశాలు

స్టూడియోకు పూర్తిగా వినియోగించు లేనంత పని ఉన్నప్పుడే అది నష్టం కలుగుతుంది. లేని పక్షంలో మామూలుగా నష్టం వస్తుంటుందని నాగేశ్వరరావు వివరించారు. అందుకే స్టూడియోలు విజయవంతం కాగల స్వంత చిత్రాలు నిర్మించుకోవలసి ఉంటుందని అన్నారు. తమ స్టూడియోను వాణిజ్య సూత్రాలపై నిర్వహిస్తామని అన్నారు. కంపెనీ స్థాపన సమయంలో ఎవరినీ పిలువలేదనీ, మాటలు చెప్పడానికి బదులు ఏమి చేసే మనం అనుకుంటే అదే మనకు అయిన అన్నారు. ప్రభుత్వం చాలా పట్టుపట్టి రాష్ట్రంలో మరిన చిత్ర పరిశ్రమ అభివృద్ధిని గురించి కృషి చేస్తున్నదనీ కనుక తమ తన వంతు బాధ్యతను నెరవేర్చాలన్న ఉద్దేశ్యంతో ఈ పనికి ఉపక్రమించామని ఆయన అన్నారు. కలర్ లేబొరేటరీ నిర్మాణంలో నిర్వహణలో యల్. వి. ప్రసాద్ కుమారుడు ప్రత్యేక నైపుణ్యం కలిగి ఉన్నారని. ఆయన తమతో కలిసి రావడం వల్ల సౌలభ్యం చేకూరిందని అన్నారు. శ్రీ ప్రసాద్ స్టూడియో నిర్మాణ ప్రతిపాదన పరిమించుకున్నప్పేనా అని ప్రశ్నించగా అలాఅనుకోవలసిన పని లేదని ఇప్పటికీ స్టూడియో కట్టాలనే ఆయన అనుకుంటున్నారని శ్రీ నాగేశ్వరరావు అన్నారు.

జడ్చర్ల సమితి సిబ్బంది విరాళం

జడ్చర్ల, సెప్టెంబరు 19

జడ్చర్ల పంచాయతీ సమితి అధ్యక్షుడు శ్రీ జె. రఘునాథరెడ్డి తమకు వచ్చే ఒక నెల గౌరవ వేతనాన్ని బీహారు వరద బాధితుల నిధికి ఇవ్వడానికి నిర్ణయించారు సమితి సిబ్బంది. ఉపాధ్యాయులు మూడు వేల ఐదు రూపాయల మేరకు వచ్చే తమ ఒకరోజు జీతాన్ని విరాళంగా ఇవ్వడానికి నిర్ణయించారు.

ధరలు తగ్గించినా ఎరువుల వాడకం పెరగని స్థితి

న్యూఢిల్లీ సెప్టెంబర్ 18 (యు. ఎన్. ఐ)

ఇటీవల ఎరువుల ధరలు తగ్గించినప్పటికీ వాటి వాడకంలో ఏ మాత్రం పెరుగుదల కనిపించడంలేదు. రసాయనిక ఎరువులు భారీ ఎత్తున ఉత్పత్తి చేస్తున్న భారత ఎరువుల సంస్థ వద్ద ప్రస్తుతం 17 కోట్ల రూపాయల విలువైన ఒక లక్ష పది వేల టన్నుల ఎరువుల నిల్వలు పేరుకుపోయాయి.

వచ్చే నెల నుండి రాబీ పంట కాలం ప్రారంభ మయినట్టయితే ఎరువులకుగిరాకీ పెరుగ వచ్చునని భారత ఎరువుల సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ కె. సి. శర్మ అన్నారు.

ఢిల్లీలో 20వేల విలువ వన్యమృగాల తోళ్ళ స్వాధీనం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 19 (హిస)

చాణక్యపురిలో ఒక వ్యాపారసంస్థపై సన్యమృగ సంరక్షణ అధికారులు దాడి జరిపి 20 వేల విలువచేసే చర్మాలు, చర్మపు దుస్తులు స్వాధీనం చేసుకున్నారు.

నిరుటికంటె ఎక్కువ బియ్యం లెవీ సేకరణ

కేంద్రానికి రాష్ట్రప్రతినిధి హామీ

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 19 (పి.టి.ఐ)

ఖరీఫ్ పంట ఈసారి బాగావండే సూచనలు ఉన్నందువల్ల నిరుటికంటె ఈ సంవత్సరం ఎక్కువ బియ్యం లెవీ గా సేకరించి పెడతామని ఆంధ్రప్రదేశ్, పశ్చిమ బెంగాల్, కర్ణాటక రాష్ట్రాల ప్రతినిధులు కేంద్రవ్యవసాయమంత్రి శ్రీ జగజీవన్‌రామ్‌కు హామీ ఇచ్చారు.

శ్రీ జగజీవన్‌రామ్ నిన్న ఈ రాష్ట్రాల మంత్రులుఉన్నతాధికారులతోచర్చలు జరిపారు. పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ సిద్ధార్థ శంకరే, బీహారు ఆహారశాఖ మంత్రి శ్రీ రామ అక్రయప్రసాదసింగ్, కర్ణాటకఆహారశాఖమంత్రిశ్రీమతి ఇ.వాక్, ఆంధ్రప్రదేశ్ సివిల్ సప్లయిస్ శాఖ కమిషనర్ శ్రీ ఇ.వి.రామిరెడ్డి ఈచర్చల్లో పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్ సివిల్ సప్లయిస్ కమిషనర్ శ్రీ ఇ.వి.రామిరెడ్డి తమ రాష్ట్రంలో పరిస్థితిని వివరించారు వానలు సమృద్ధిగా కురిశాయనీ, ఖరీఫ్‌పంట బాగా చేతికివచ్చే అవకాశం ఉందనీ ఆయన అన్నారు. 44 లక్షల టన్నుల వరిపంట సాధించే అవకాశం ఉన్నదనీ ఇతర ధాన్యాలపంట కూడా బాగా పెరిగే అవకాశం ఉన్నదనీ ఆయన చెప్పారు.

నిత్యవాడకం సామగ్రి నాణ్యతప్రమాణాలు

వినియోగదార్ల కేంద్రమండలి నిర్ణయిస్తుందని పాయ్ ప్రకటన

మద్రాస్, సెప్టెంబర్ 18 (యు.ఎన్.ఐ)

నిత్యవాడకం సరుకుల నాణ్యత ప్రమాణాలను వినియోగదారుల కేంద్ర మండలి నిర్ణయించగలదని కేంద్ర పరిశ్రమల పౌరసరఫరాశాఖల మంత్రి టి. ఎ. పాయ్ నేడు తెలిపారు.

సరసరలలో ప్రజలకు నాణ్యమైన సరుకులను తయారు చేయడానికి ప్రభుత్వం సంకల్పించిందని వినియోగదార్ల మండలి ప్రతి సరుకును పరీక్షించి యోగ్యతా పత్రాన్ని ఇవ్వగలదని ఆయన అన్నారు.

ప్రభుత్వం పెద్దకొనుగోలు దారని ప్రభుత్వం తాను కనుగోలుచేసే సరుకు నాణ్యత దరను గురించి తగు మేరకు క్రమశిక్షణను పాటించకపోతే భూతిసమాజానికి నష్టం కలుగగలదని పాయ్ అన్నారు.

కొన్నిసరుకుల విక్రయంలో ఏర్పడిన హెచ్చుదనం తాత్కాలికమైనదని దేశపు పిపిధ భాగాలలో వచ్చేపండుగల తేదీలు విభిన్నంగా ఉంటాయి కావున పంచదార, వస్త్రాల కొనుగోలు ఏకరీతిగా ఉండదని ఆయన అన్నారు.

చోరీ నేరంపై భీమా సంస్థ ఉద్యోగికి ఖైదు

మచిలీపట్నం, సెప్టెంబర్ 19 (హిస)

తోటి ఉద్యోగి ఇంట్లో 30 వేల విలువగల బంగారు ఆభరణాలు చోరీచేసినేరానికి జీవితఖైదీ సంస్థలో పంచ్ ఆపరేటర్ పాయంరంగ విఠలేను స్థానిక మేజిస్ట్రీట్ ఏడాది కఠినకారాగారవాస శిక్షవిధించారు.

గత సంవత్సరం సెప్టెంబర్‌లోపాయంరంగ విఠల్ తన ఆఫీసులో పనిచేస్తున్న వెంకటేశ్వర్లు ఇంట్లో పట్టపగలు నగలు అపహరించాడు పోలీసులు రెండులో జులలో నిందితుడిని అరెస్టుచేసి రూపాయి సొమ్ము స్వాధీనం చేసుకున్నారు.

హెచ్చు శాఖలలో స్టేట్ బ్యాంక్‌కు అగ్రస్థానం

బొంబాయి, సెప్టెంబరు 19 (యుఎన్ఐ)

స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా ఏడు అనుబంధ బ్యాంకులలో కలసి ప్రపంచంలో అత్యధిక శాఖలుకల బ్యాంకులలో మొదటి స్థానం ఆక్రమించినదని న్యూయార్కులోని "అమెరికన్‌బ్యాంకర్" అనే పత్రిక వెల్లడించినది.

1974 సంవత్సరాంతానికి స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియాకు, దానిఅనుబంధబ్యాంకులకూ కలపి మొత్తం 5128 శాఖలు ఉన్నాయి. ప్రపంచంలో హెచ్చు శాఖలు కలిగినబ్యాంకులలో లండన్‌లోనిబార్క్లేస్ బ్యాంక్ లిమిటెడ్‌కు రెండవ స్థానం 1974 సంవత్సరాంతానికి ఈ బ్యాంకుకు మొత్తం 47 వందల శాఖలు ఉన్నాయి.

1975 ఆగస్టు29వతేదీనాటికి స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియాలోనూ అనుబంధబ్యాంకులలోనూ మొత్తం మూడువేల కోట్ల రూపాయలు డిపాజిట్లు ఉన్నాయి.

ప్రపంచంలోని అయిదు వందల పెద బ్యాంకుల వివారాలను ఈ పత్రిక ఇటీవల ప్రకటించినది.

సూర్యవంశ క్షత్రియసమాజ కార్యదర్శి మక్కాజి కాలధర్మం

హైదరాబాదు, సెప్టెంబరు 19

అఖిలభారత సూర్యవంశక్షత్రియ సమాజం కార్యదర్శి శ్రీ కె. మక్కాజి ఈనెల 16వ తేదీన రాత్రి చందుబ్‌వాడిలో పరమపదించారు. 17వ తేదీన అంత్యక్రియలకు ముందు ఎలువురు వారి భౌతికకాయాన్ని దర్శించి శ్రద్ధాంజలి ఘటించారు. వారి కుటుంబానికి సంతాపసానుభూతులను తెలిపారు.

30·6 కిలోల పాలు ఇచ్చిన ఆవు

నాసిక్, సెప్టెంబర్ 18

హోస్టిన్‌జాతి ఆవులకు జరిపిన పోటీలో, నాసిక్‌కు చెందిన సీమా, యశోదలనే రెండుఆవులు 24 గంటల వ్యవధిలో 30.6 కిలోగ్రాముల పాలు ఇచ్చి, వేయిరూపాయల మొదటి బహుమతిని సంయుక్తంగానెగలుచుకున్నాయి.

పిర్రివాడలో క్రిషిగోస్‌వా సమితికి చెందిన రేవ అనే ఆవుకు, గోవాలావో జాతి ఆవులకు జరిపిన పోటీలో మొదటి బహుమతి లభించినది. ఈ ఆవు 24 గంటలలో మొత్తం 11.2కిలోగ్రాముల పాలు ఇచ్చినది.

గోదాముల నిర్మాణానికి 10 కోట్లు కేటాయింపు

నిడుబ్రోలు, సెప్టెంబరు 19 (హి.స)

దేశంలో ఆహార ధాన్యాల నిల్వలకు అవసరమైన గోదాములు నిర్మించే నిమిత్తం కేంద్ర ప్రభుత్వం పంచవర్ష ప్రణాళికా కాలానికి 10 కోట్ల రూపాయలు కేటాయించిందని కేంద్ర ప్రభుత్వ ఆహారశాఖ ప్రతినిధి శ్రీ కె. కృష్ణమూర్తి ఇటీవల చెప్పారు.

ఆహార ధాన్యాల నిల్వల పథకంక్రింద హైదరాబాద్, మద్రాసు, భోపాల్, పాట్నా గౌజియాబాద్‌లలో ప్రాంతీయ కార్యాలయాలను నెలకొల్పి ఆహార ధాన్యాల సంరక్షణ కార్యక్రమాలు చేపట్టదలచామని ఆయన చెప్పారు.

ప్రతి ఏటా ఎలుకలు, ఇతర కీటకాల వల్ల కోటి టన్నుల ఆహార ధాన్యాలు నాశనమవుతున్నాయని. ఈ ధాన్యాన్ని రక్షించేందుకు ప్రభుత్వం భారీ ఎత్తున కార్యక్రమం చేపట్టింది అని చెప్పారు.

రాష్ట్రంలో ఈ కార్యక్రమాల అమలుకు. ప్రత్యేకంగా నిర్మించిన ధాన్యపు నిలువ డబ్బాలు, రైతులకు సరఫరాచేసే నిమిత్తం కేంద్రం 8 లక్షలు కేటాయించినదని ఆయన చెప్పారు.

ఆహార ధాన్యాల నిల్వలకు నూతన పద్ధతులను రూపొందించే నిమిత్తం ఉత్తర ప్రదేశ్, హరియానా, పంజాబ్‌లలో గల పరిశోధనా కేంద్రాలు పరిశోధనలు జరుపుతున్నవని ఆయన చెప్పారు.

టికెట్లులేని ప్రయాణీకుల నుండి 6 లక్షలపైగా జుర్మానాల వసూలు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 19 (హిస)

దేశంలోని అన్ని రైల్వే మండలాలలో రైల్వేనిఘానిభాగం దాడులు జరిపి ఒక వారంలో టికెట్టులేని ప్రయాణీకుల వద్ద అరు లక్షల 45 వేల రూపాయలు జుర్మానాలు వసూలుచేశారు.

సెప్టెంబరు మొదటివారంలో 1288 ప్రత్యేక దాడులుజరిపి 46,782 మంది ప్రయాణీకులవద్దనుండి 6 లక్షల రూపాయలు వసూలు చేశామని ఒక అధికార ప్రతినిధి చెప్పారు.

కేసులుదాఖలు చేసిన 6,641 మంది వ్యక్తులకు 3,806 మంది శిక్షలు పడ్డాయని జుర్మానాల రూపంలో 45 వేల రూపాయలు వసూలైందని ఆయన చెప్పారు.

పోర్చుగల్‌లో మంత్రివర్గంఏర్పాటు యత్నాల సాఫల్యం

లిస్బన్, సెప్టెంబర్19 (ఎ.పి.)

పోర్చుగల్ ప్రధానిగా పదవీభాధ్యతలు స్వీకరించనున్నజోస్‌పిన్హెరియా డిఅజెవెడో నూతనమంత్రివర్గాన్ని ఏర్పాటు చేయడానికి గత మూడువారాలుగా చేస్తున్న ప్రయత్నాలు విజయవంతమైనాయి.

ఆయన మంత్రివర్గంలో నలుగురు సోషలిస్టులు. ఇదరు సెంట్రిస్ట్ పార్టీలకు డిమొక్రట్లు. ఒక కమ్యూనిస్టుప్రతినిధి ఉంటారని సోషలిస్టు అధికార ప్రతినిధి చెప్పారు.

బస్ ఢీకొని ఒకని మృతి

(ఆంధ్రభూమి విలేకరి)
నాగార్జునసాగర్, సెప్టెంబర్ 19

నాగార్జునసాగర్ డామ్ మెకానికల్ డివిజన్‌లో ఎల్. డి. సిగా పనిచేయుచున్న విజయవాడకు చెందిన శ్రీ జంపా రంగారావు ఇటీవల తన మోటారు సైకిల్‌పై వెళుతుండగా హిల్‌కాలనీ అనుప్రతిష్ఠ రోడ్డురవాణా సంస్థ బస్సుకు ఢీకొని వెంటనే మరణించారు.

ఆయన వయస్సు 41 సంవత్సరాలు ఆయనకు భార్య ముగ్గురు కుమారులు ఒక కుమార్తె ఉన్నారు.

బి.ఎ., బి.కామ్ పరీక్ష దరఖాస్తులకు గడువు పొడిగింపు

హైదరాబాద్, సెప్టెంబర్ 19

బి.ఎ., బి.కామ్., పార్టు 1 పార్టు 2 పరీక్షల దరఖాస్తులు చేయగడువు రేపటి ఈనెల 25వ తేదీవరకు పొడిగించారు. అభ్యర్థులు అపరాధ రుసుము ఐదురూపాయలతోకలిపి ఇరువై రూపాయల ఫీజు చెల్లించాలి. దరఖాస్తులుచేరుతేది ఇకపొడిగింపమని ఉస్మానియా విశ్వవిద్యాలయం పరీక్షల నిర్వాహణాధికారి తెలిపారు.

కుష్ఠం నివారణకు ఇన్నర్ వీల్ క్లబ్ మూడేళ్ల పథకం

విజయవాడ, సెప్టెంబర్ 19

వచ్చే మేనెలలో సిడ్నీలో జరుగనున్న అంతర్జాతీయ ఇన్నర్‌వీల్‌క్లబ్ ప్రపంచ సదస్సులో కుష్ఠవ్యాధికి మూడేళ్ళలోనిర్మూలించడానికి ఉద్దేశించిన ఒక బృహత్ పథకాన్ని పరిశీలించడం జరుగుతుందని క్లబ్ అధ్యక్షురాలు శ్రీమతి దేవిస్ వెల్లడించారు.

నిన్న ఇక్కడి విలేకరులతో ఆమె మాట్లాడుతూ తమక్లబ్‌కు ప్రపంచమంతటా 45 డిస్ట్రిక్ట్‌లలో అరవై వేలమందిసభ్యులున్నారని ఒక్క భారతదేశంలోనే 4500 మంది సభ్యులున్నారనీ చెప్పారు. శ్రీమతి దేవిస్ శ్రీలంక, భారతదేశాల్లో 16రోజులు పర్యటించడానికి వచ్చారు. కొలంబో త్రివేంద్రం బొంబాయిలు సందర్శించి విజయవాడమీదుగా ఆమె కలకత్తా వెళ్లారు.

సిక్కిం నుండి పార్లమెంటుకు కాంగ్రెస్ అభ్యర్థి

గాంగ్‌టక్, సెప్టెంబరు 19 (యు.ఎన్.ఐ)

సిక్కిం నుండి లోకసభ సభ్యత్వానికి పోటీ చేయడానికి సిక్కిం కాంగ్రెస్ అభ్యర్థిగా సిక్కిం కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎస్. కె. రామ్ నామినేట్ అయినారు.

గ్రామాలో డాక్టరుగా పని చేయదలిస్తే మూడేళ్ల కోర్సు

మేఘాలయ గవర్నర్ సూచన

షిల్లాంగ్, సెప్టెంబర్ 19 (యు.ఎన్.ఐ)

గ్రామాలలో డాక్టర్లుగా పని చేయడానికి సంసిద్ధంగా ఉన్నవారికి మూడేళ్ళ మెడికల్ కోర్సును రూపొందించాలని మేఘాలయ గవర్నర్ శ్రీ ఎల్. పి. సింగ్ సూచించారు.

నవంబర్ 1 నుండి పూరీ-తిరుపతి ఎక్స్‌ప్రెస్

తిరుపతి, సెప్టెంబర్ 19 (పి.టి.ఐ)

పూరీ నుండి తిరుపతికి నేరుగా ఎక్స్‌ప్రెస్ నవంబర్ మొదటి తేదీ నుండి ప్రవేశపెట్టుతారని ఈ ప్రతిపాదనపై ఆగ్నేయ రైల్వే ఆమోదం కోసం ఎదురు చూస్తున్నామని దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ కె. ఎస్. రాజన్ నిన్న ఇక్కడ తెలిపారు.

అత్యవసర పరిస్థితి తొలగినప్పుడే పత్రికల సెన్సార్‌షిప్ రద్దు

సమాచార మంత్రి శుక్లా ప్రకటన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 19 (హి.స)

అత్యవసర పరిస్థితి కొనసాగినంత కాలం పత్రికల సెన్సార్‌షిప్ ఉంటుందని సమాచార మంత్రి శ్రీ విద్యాచరణ్ శుక్లా స్పష్టంగా చెప్పారు.

ప్రెస్ క్లబ్‌లో నిన్న ఆయన గౌరవార్థం జరిగిన ఇఫ్తార్ సమావేశంలో మాట్లాడుతూ శ్రీ శుక్లా, వార్తా పత్రికల స్వాతంత్ర్యం హద్దులుమీరినప్పుడు అంకుశం విధించడం అవసరమని ఆయనఅన్నారు.

సెన్సార్‌షిప్ నియమాలను సడలించిన తమిళనాడు ఈస్వేచ్ఛను పత్రికలుసక్రమంగా వినియోగించుకోలేకుండున్నందుకు అయ్యి హర్షం వ్యక్తం చేశారు. వార్తాపత్రికలు అత్యవసర పరిస్థితిని దుర్వినియోగం చేయడానికి అవకాశం కలిగించరాదని అధికారులకు ఆదేశాలిచ్చామని. అయితే సెన్సార్‌షిప్‌ను మాత్రం తొలగించలేదని అన్నారు.

వార్తా పత్రికలు బాధ్యతాయుతంగా ప్రవర్తిస్తున్నాయని ఆయనఅన్నారు.

అవకాశాలను వ్యాపింపచేసే వారిని కనిపెట్టి ఉండాలని. ఈ అవకాశాలు పత్రికలపై ప్రజలుంచిన విశ్వాసాన్ని పెచ్చు చేస్తాయని. సమాజాన్ని నైతికంగా పతనం చేస్తాయని ఆయన అన్నారు.

వార్తా సంస్థలను, ప్రెస్ కౌన్సిలును పునర్వ్యవస్థీకరించే విషయం ప్రభుత్వం పరిశీలిస్తోందని ఆయన చెప్పారు.

బాన్‌లో వాణిజ్య మంత్రి చర్చలు

బాన్, సెప్టెంబర్ 19 (రాయిటర్)

భారత-పశ్చిమ జర్మనీలమధ్య వాణిజ్యం పెంపొందించే అవకాశాలను గురించి జర్మనీ నాయకులతో కేంద్ర వాణిజ్యమంత్రి ప్రొఫెసర్ డి. పి. చటోపాధ్యాయ నిన్న చర్చలుజరిపారు. పశ్చిమ జర్మనీ వ్యవసాయశాఖ మంత్రి జోసెఫ్ ఎర్టిల్‌తోనూ, విదేశాంగమంత్రి హెచ్. డి. విస్‌చెన్స్కీతోనూ మాట్లాడినట్టు శ్రీ చటోపాధ్యాయ చెప్పారు.

రైల్వే రవాణా చార్జీ బహుస్వల్పం

కలకత్తా, సెప్టెంబరు 19 (యు.ఎన్.ఐ)

ఇతర దేశాలలో పోల్చిచూస్తే ఇండియాలో రైల్వే రవాణా చార్జీలు చాలా తక్కువ అని రైల్వే మంత్రి శ్రీ కమలాపతి త్రిపాఠి నిన్న అన్నారు.

గృహ నిర్మాణానికై కేంద్ర సిబ్బందికి తిరిగి రుణాలు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 19 (యు.ఎన్.ఐ)

కేంద్రప్రభుత్వోద్యోగులకు, అఖిల భారత సర్వీసులకుచెందిన ఉద్యోగులకు ప్రభుత్వం రుణాలు ఇవ్వదం పై ఆంక్షలను రద్దుచేశారు.

తమిళనాడు గ్రామీణ కార్మికుల సమాఖ్య

25న సదస్సుకు ప్రారంభోత్సవం

మద్రాస్ సెప్టెంబర్ 19

రామనాథపురం జిల్లా రాజపాలయంలో ఈ నెల 25 వ తేదీన తమిళనాడు గ్రామీణకార్మికుల సమాఖ్య రెండురోజుల సదస్సుకు కాంగ్రెస్ అధ్యక్షులు డి. కె. బారువా ప్రారంభోత్సవం చేస్తారు.

తమిళనాడు ఇ. ఎస్. టి. యు. సి. అధ్యక్షులు జి. రామానుజం ఒక పత్రికా ప్రకటనలో ఈ సదస్సు ఉద్దేశం ఇరుపై అంశాల ఆర్థిక కార్యక్రమ సందేశాన్ని గ్రామాలకు తీసుకొని వెళ్ళి ఈ పథకం క్రింద లభించే ప్రయోజనాలను వారికి తెలియ చెప్పడమని వివరించారు.

కేంద్ర హోంమంత్రి కె. బ్రహ్మానంద రెడ్డి పార్లమెంటు సభ్యుడు బి. సి. భగవతి ఈ సదస్సులో ప్రసంగిస్తారు. భగవతి భారత జాతీయ గ్రామీణ కార్మిక సమాఖ్య అధ్యక్షులు.

ఇండోనేషియా నౌకాదళం తిమోర్ చేరిక

31 మంది శరణార్థుల తరలింపు

జకార్తా, సెప్టెంబర్ 19 (రాయిటర్)

పోర్చుగీస్ తిమోర్ నుండి 31 మంది శరణార్థులను తరలించడానికై ఇండోనేషియన్ నౌకాదళం నమ్బుయి గత ఆదివారంనాడు రేవు పట్టణమైన యేబారా చేరుకొన్నారని ఇండోనేషియా సైనిక వార్తా పత్రిక ఒకటి వ్రాసినది. ఈ శరణార్థులలో ఎక్కువమంది స్త్రీలు. పిల్లలు ఉన్నారు.

యేబారా రేవుపట్టణం వలస దేశ రాజధాని నగరం దిలికి 40 కిలోమీటర్ల దూరములో ఉన్నదని. ఈ యేబారాను తరుగుదాటుదారులు చుట్టిముట్టి ఉన్నారనికూడా పత్రిక వ్రాసినది.

రెండు బృందాలుగాగల ఇండోనేషియన్ నౌకాదళం నమ్బుయి శరణార్థులను ఇండోనేషియా ఆధీనంలోగల తిమోర్ పశ్చిమ ప్రాంతానికి తరలించారు నౌకాదళం రాకపై ఇతర వివరాలను పత్రిక వ్రాయలేదు. శరణార్థుల తరలింపు సమయంలో ఎట్టి సంఘటనలైనా జరిత్తినదీ లేనిదీ కూడా ఆపత్రిక వ్రాయలేదు.

పోర్చుగీస్ తిమోర్‌లో ఇండోనేషియాను సమర్థించే ఫ్రెటిలిన్ సంయుక్త దళాలు, యు డి టి దళాల మధ్య తాజాగా యుద్ధం సంభవించినట్లు పత్రికా వార్తల ప్రకారం ఇండోనేషియా యుద్ధ నౌకలు తిమోర్ సముద్రంవైపు వస్తున్నవి.

ద్రావిడబ్రాహ్మణ మహాసభ సమావేశం వాయిదా

పేరూరు సెప్టెంబర్ 18

ఈనెల 20వ తేదీన పేరూరులో జరగవలసిన అఖిలభారత ద్రావిడ బ్రాహ్మణ మహాసభ కేంద్రవర్గ సమావేశాన్ని అనివార్య కారణాలవల్ల వాయిదా వేసినట్టు మహాసభ ప్రధాన కార్యదర్శి శ్రీ పేరి సుబ్బారావు తెలియచేస్తున్నారు.

లారీ ప్రమాదంలో నలుగురు మృతి

హైదరాబాద్, సెప్టెంబర్ 19

చిత్తూరుజిల్లా తుపాకి చేనుపల్లివద్దగత బుధవారం రాత్రి ఒక చింతపండు లారీ తలక్రిందైన పలితంగా నల్గురు కూలీలు చనిపోయారు.

రామతీర్థం నుండి పెద్దంబాలపోతున్న ఈలారీపై ముగ్గురు స్త్రీలు, ఒక పురుషుడు ప్రయాణం చేస్తున్నారు. ఈ నలుగురూ చనిపోయారు.

టెక్స్‌టైల్ డిస్కౌంట్ హౌస్
ప్రముఖ మిల్లులచే నిరవహించబడుచున్నది
ఈ పండుగ తరుణానికి ఆఫర్ చేస్తున్న
అద్భుతమైన తగ్గింపు ధరలు



సూటింగులు	మార్కెట్ రేట్	డిస్కౌంట్ హౌస్ రేట్
శ్రీరామ్ సఫారి ప్యాంట్ పీసులు—	68.00	44.00
కౌబాయ్ చెక్ ప్యాంట్ పీసులు—	60.00	48.00
బిన్నీ కాటి డ్రిల్—	6.17	5.50 మీటర్
కమల్ చెక్స్‌టు రెజ్జు చెక్ ప్యాంట్ పీసులు—	95.00	70.00 మీటర్
కాటన్ ప్యాంట్ పీసులు—	16.50	13.25
పాలీస్టర్ ప్యాంట్ పీసులు—	50.00	33.00
షర్టింగ్స్		
ఫ్యాన్సీ స్ట్రిప్ 80/20 షర్టింగ్స్—	26.00	18.50 మీటర్
మొరార్జీ సఫారి షర్టింగ్స్—	25.00	19.90
పెరిగాల్ 67/33 ప్లెయిన్ షర్టింగ్స్—	20.00	16.90
మఫత్‌లాల్ వైట్ పాప్లిన్—	6.00	4.90
లాంగ్ క్లాత్ దావణ్‌గిరి 102 సిఎమ్‌ఎస్—	6.50	5.40
పెట్టికోట్లకు లాంగ్ క్లాత్	4.50	3.50
లాంగ్ క్లాత్ ఎమ్‌ఎస్ 55—	5.30	5.00
డ్రెస్ సిల్కులు		
ప్రింటెడ్ జర్మ్ ట్రింకిల్ న్యూ డిజైన్లు—	23.00	18.00
ప్రింటెడ్ కాటన్ మూటీ షర్టింగ్స్—	7.25	5.40
చేనేత పోచంపల్లి—	17.00	13.50
చేనేత లుంగీ—	10.25	7.90
టర్కీ టవల్—	14.00	11.00
2 X 2 బ్లౌజ్ పీసులు—	9.75	8.40
చీరెలు		
ఐ సి జి సిల్క్ చిఫాన్	93.00	75.00

అప్పు లభించును

మీ వ్యాపారాన్ని అభివృద్ధిచేసుకొనుటకు రు. 10,000 లేదా అంతకుసేగా ఋణాలు షాపు, భవనము భూమి, జీపీటరు, మిల్లు ఫ్యాక్టరీ లిమిటెడ్ కంపెనీ పెద్ద పరిశ్రమలపై సరళమగు వడ్డీరేటులభవాయిదాలపై తిరిగిచెల్లించే పద్ధతిపై అప్పు లభించును. ఇంగ్లీషులో వ్రాయండి.

SWASTIK FINANCE CORPORATION,
292 502. Shanti Nivas,
2nd Floor, V. P. Road
Prarthana Samaj
Bombay-400004,
Phone: 381131

అన్ని రకాల వస్త్రాలపై
50% వరకు
అమ్మకపు తగ్గింపు!

సునీత్

8-9, మెట్రో ఎస్టేట్
ఆబిడ్ రోడ్, హైదరాబాద్
ఫోను: 46559

కర్నాటక రాష్ట్రం లాటరీ

కన్నాడ్రా

రేపే డ్రా!
రెండు మోదటి బహుమతులు
తలా రూ. 1,00,000.

డ్రా పరిణామాలు బహిరంగా, తప్పులు లేకుండా ప్రకటించవలసివున్నందున డ్రా జరిగిన మర్నాడే పరిణామాలు ప్రకటించడం సాధ్యంకాదు. కాబట్టి సాధ్యమైనంత తొందరలో పరిణామాలు ఈ పత్రికలో ప్రకటించబడగలవు.

27-C

ఈ పండుగల సీజనులో

మీ పిల్లలకు ఇష్టమైన ఫ్రాక్‌లు, బాబానూట్లు, షూక్స్, బెల్ బాటమ్స్, టి-షర్టులు, బేబీ సెట్లు, ఉలెన్ స్వెట్టర్లువంటి రెడీమేడ్ డ్రెస్ సెట్లును కొనండి!

మా నద్ద పురుషులకు మరియు స్త్రీలకు అధునాతన వేర్ లుమరియు హోయిజరీలు గొప్ప స్టాకులలో వున్నాయి!

నేడే విచ్చేయండి!

మీనాక్షి ఎంపోరియమ్

4-1-849/2, ఆబిడ్ రోడ్. హైదరాబాదు. ఫోను; 42518

ఇండోఫిల్ పెస్టిసైడ్సు

ఇండోఫిల్ వారి సస్యరక్షణ మందులు వాడి మీ పంటలను రక్షించి అధికోత్పత్తి చేయుడు.

డైథేన్ జడ్-78, డైథేన్ ఎమ్-45 మందులతో మీ పంటలను తెగుళ్ళ నుండి రక్షింపుడు

గేరాథేన్ పంటలను బూజుతెగుళ్ళ బారినుండి కాపాడు మందు.

స్టామ్ ఎఫ్-34 టోక్ ఇ.25 కలుపు మొక్కలను హతమార్చి మీ పంట దిగుబడిని పెంచు కలుపు మందు

టెల్‌థేన్ లక్క తెగుళ్ళ నుండి పంటలను రక్షించు మందు

ట్రయిటాన్ వాడి అధిక ఫలితం పొందుడు.

సెల్లింగ్ ఏజెంట్స్

మెసర్సు ది సెంటిఫిక్ ఫెర్టిలైజరు కంపెనీ (ప్రై) లిమిటెడ్

హిమాయత్ నగర్, హైదరాబాదు-500029
మంగళగిరిరోడ్డు, గుంటూరు-522001



* వరిథ్రెషర్: 5 హెచ్.పి. మోటారుపై ఆపరేట్ చేయబడినది.
* 500 కి.గ్రా. బరువు ఎద్దుబండిలో రవాణా చేయబడును.
* ధాన్యంలో ఎట్టినష్టం లేకుండా పరిశుభ్రమైన ధాన్యాలు.
* గంటకు 7 నుండి 10 సంచులు క్లీనింగ్ కెపాసిటీ.
* మిల్లెట్ థ్రెషర్: జొన్న, సజ మరియు మొక్కజొన్న, ఇతర పంటలకు 5 హెచ్.పి. కావలెను.
క్లీనింగ్ కెపాసిటీ: దినానికి 70 నుండి 100 బస్తాల జొన్న.
* వయంత్ విన్నోవర్: ఎన్నోవింగ్ కెపాసిటీ పరి. మొక్కజొన్న. జొన్న మరియు ఇతర ఆహారపంటలకు 100 నుండి 150 సంచులు.
* మనుష్యులచేత ఆపరేట్ చేయబడినది.

సంప్రదించండి:

వెంకటేశ్ పడ్గిల్ వార్ కార్పొరేషన్

"చంద్రలోక్ కాంప్లెక్స్"
111. సరోజినీదేవిరోడ్. సికింద్రాబాద్-500003.

అక్కి కృష్ణయ్య అండ్ కంపెనీ

కొంపలూరి స్ట్రీట్ విజయవాడ.

(B.A.P.)

తిరుపతిదేవునికి కేంద్రమంత్రిపాయ్ పూజలు

తిరుపతి. సెప్టెంబర్ 19 (పి. టి. ఐ.)

శ్రీ వెంకటేశ్వరుడికి నిన్న నేడు కేంద్ర పరిశ్రమలు పౌరసరఫరాలశాఖ మంత్రి టి.ఎ. పాయ్ పూజలు జరిపారు. తిరుపతిదేవస్థానం చైర్‌మెన్ సి. అన్నారావు సమాజసంక్షేమానికి దేవస్థానంనిధులు వినియోగించే ప్రతిపాదనలను గురించి మంత్రికి వివరించారు. దేవాలయ కళలు వాస్తుశిల్పాన్ని భద్రపరచాలని దీనికి సంబంధించిన మ్యూజియంను ఫీల్డ్‌లో ఏర్పాటు చేస్తే బాగుంటుందని శ్రీ పాయ్ సూచించారు.

అందోలు తాలూకాలో అర్య వైశ్య సంఘాలు

అందోలు సెప్టెంబర్ 19

అందోలు తాలూకా అర్యవైశ్య సంఘ కార్యకర్తలు అల్లాదుర్గం ముస్తాపురం, పైపాపురం గ్రామాలలో పర్యటించి శ్రీ [illegible] నరసింహారావు అధ్యక్షతన [illegible] ఎన్నికలు జరిపారు.

అల్లాదుర్గం:- అధ్యక్షుడు శ్రీ నేలకంటి చంద్రయ్య. ఉపాధ్యక్షుడు శ్రీ శ్రీరాంబద వయ్య కార్యదర్శి శ్రీసూదందాలకృష్ణయ్య సహాయ కార్యదర్శి శ్రీరాం శ్రీనివాస్. కోశాధికారి శ్రీ మునిగ్యాల వెంటయ్య

ముస్తాపురం:- అధ్యక్షుడు శ్రీకన యయ్య గారి ప్రభులు ఉపాధ్యక్షుడు శ్రీ చకిలం గోవిందు. కార్యదర్శి శ్రీ కన్నయ్యగారి వెంకటనరసింహులు సహాయ కార్యదర్శి శ్రీ కాటకం రామిలు కోశాధికారి శ్రీ చకిలం రాములు

పెద్దాపురం:- అధ్యక్షుడు శ్రీ దిమ్మయ్య గారి [illegible] ఉపాధ్యక్షుడు శ్రీబచ్చు పాండురంగం కార్యదర్శి శ్రీ చొక్కారపు వెంకటేశం. సహాయకార్యదర్శి శ్రీబుస్సా నంగియ్య కోశాధిపతి శ్రీ గంగా విఠల్.



మొదటి రేసు
సు: 1-30 గంటలకు
ప్రారంభం!
రేపు ప్రత్యేక ఈవెంట్
అసఫ్‌జా VII
మెమోరియల్ కప్

*పన్నెండు సంవత్సరాలలోపు పిల్లలకు ప్రవేశము లేదు.

మీ పందాలకు
మలక్‌పేటకుపదండి

హైదరాబాదు రేస్ క్లబ్

పాడిపరిశ్రమ సిబ్బందిని తొలగించరాదని ఉత్తర్వు

హైదరాబాద్, సెప్టెంబర్ 19

రాష్ట్ర కార్మికమంత్రి శ్రీ టి. అంజయ్య సకాలంలో గైకొన్న నిర్ణయంవల్ల పాడి పరిశ్రమలో పనిచేస్తున్న రెండువేల అయిదువందల కార్మికులజీవనోపాధి నిలిచింది. ప్రభుత్వ ఉత్తర్వు ప్రకారం ఎంప్లాయ్‌మెంటు ఎక్స్ఛేంజీద్వారా ఎంపిక చేయని అభ్యర్థుల ఉద్యోగాలనుతీసివేయాలని ఉన్నది. ఈ ఉత్తర్వు ప్రకారం ఈ కార్మికుల సర్వీసులను రద్దుచేసి ఉద్యోగాలనుండితీసి వేయాల్సిన పరిస్థితిరాగా రాష్ట్ర పాడిపరిశ్రమ కార్మికుల సంఘ ప్రతినిధివర్గం ఐ.ఎన్.టి.యు.సి. కార్యదర్శి శ్రీ యం.ఎ. రషీద్ నాయకత్వంలో కార్మికమంత్రిని కలుసుకొని పరిస్థితులను వివరించి స్వల్ప వేతనాల పెంపునిచేసే కార్మికులపట్ల సానుభూతిని చూపాలని కోరగా మంత్రి అంజయ్య వారి సమస్యలను పరిశీలించి ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజి ప్రమేయం లేకుండా ఈ సంవత్సరం జూన్ 28వ తేదీకి ముందుగా నియామకమైన కార్మికులనుతీసివేయరాదని యాజమాన్యానికి సూచనచేశారు. కార్యంచేయకుండా ఈ విషయంలో యాజమాన్యంవారు సంఘంతో అంగీకారానికి రావాలనికూడా ఆయన సూచించారు.

సంఘ ప్రధానకార్యదర్శి శ్రీ అహమ్మద్ అలీ ఉపాధ్యక్షులు శ్రీ కె. నారాయణ శ్రీ బి. పృథ్వీరాజ్ మంత్రిత్వశాఖ అధ్యక్షుడు శ్రీ యస్. హరినాథరావుకార్యదర్శి శ్రీ యస్. పాండు మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.

పచ్చేనెల రష్యాలో గిస్కార్డు పర్యటన

మాస్కో, సెప్టెంబర్ 19

ఫ్రాన్స్ అధ్యక్షుడు గిస్కార్డుడెస్టాంగ్ అక్టోబర్ 14 నుండి 18 వరకు అధికార హోదాతో రష్యా సందర్శిస్తారు.

ఆకాశవాణి
ఆదివారం
21-9-1975

శక 1897 భాద్రపద 30

హైదరాబాద్ -ఎ

ప్రసారము - 1

ఉ॥ 6-00 వందేమాతరం 6-02 మంగళధ్వని. కార్యక్రమ వివరణ 6-10 భక్తిరంజని 6-40 సూక్తిమంజరి 6-45 పాలపనులు 6-55 జిల్లా సమాచార లేఖ 7-00 ఇంద్రసమ్మేళనం 7-15 "అమరవాణి" 7-30 సుతిమాల 7-45 నగరవాణి 8-20 పప్పు సోమేశ్వరరావు: వీణ 9-10 పప్పు సోమేశ్వరరావు: వీణ 9-30 మీరు కోరిన పాటలు 10-02 వాతావరణ సూచన. ప్రసార సమాప్తి.

ప్రసారము - 2

మ॥12.40 కార్మికులకార్యక్రమం 1-10 చిత్రసీమ 1-20 పాడి-పంట. వాతావరణ సూచన 1-30 రంగవల్లి 2-10బాలవిహారం 3-00 'మహాకవి కాళిదాసు' నాటకం 4-00 ప్రసార సమాప్తి.

ప్రసారము - 3

సా॥ 5-30 గోవిందరావు దంతాలే: గాత్రం స్థానిక ప్రకటనలు 6-30 గ్రామసీమలు 6-55 మాటా-మంతి 7-15 ఇల్లువాకిలి 7-45 ఈ మాసపుపాట 7-50 ప్రసంగం 8-00 వాద్యగోష్ఠి 8-15 వికాస తరంగిణి 8-30 జానపద గేయాలు 8-45 లలిత సంగీతం 9-15 చిత్రసీమ 9-30 "భాగస్వాములు" సంక్షిప్త శబ్దచిత్రం 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్ -బి

ప్రసారము - 1

ఉ॥ 6-30 వందేమాతరం. మంగళధ్వని. కార్యక్రమ వివరణ 6-40ఈశ్వరి అల్లాతేరోనామ్ 9-00 గజ్జెల 9-30బద్రీం కేలియే 10-00 గోవిందరావు దంతాలే: గాత్రం 11-00 ప్రసార సమాప్తి.

ప్రసారము - 2

మ॥ 1-45 వాద్య సంగీత్ 2-00 ఫిల్మిగానే 2-20 హూల్ రుడియా 2-30 బహినోం కేలియే 3-02 ప్రసార సమాప్తి.

ప్రసారము - 3

రా॥ 8-05 సర్గం 8-35 సుగమ్‌సంగీత్ 9-30 నైరంగ్ 10-30 ప్రసార సమాప్తి.

యువవాణి

ఉ॥ 7.05 కర్ణాటక సంగీతం 7-20 పాశ్చాత్య సంగీతం 7-50 వినువీధులు 8-30 ఫిల్మిగానే గజ్జెల

సా॥ 5-30 కదంబకార్యక్రమం(ఉర్దూ) 6-10 సతీష్ కాషికర్: గాత్రం 6-25 పాశ్చాత్య సంగీతం 7.05 "మరో ప్రపంచం" సీరియల్ నాటిక 3వ భాగం.

విదేశీశక్తులపై ప్రధాని నిశిత విమర్శ

(1వ పేజీ తరువాయి)

మాయింపలేదే అని అన్నారు. దీనిపై దాను దృష్టిలో ఉంచుకొని చూచినప్పుడు నిర్వహించినవారి సంఖ్య అతి స్వల్పం అని అన్నారు.

నేనుకూడా ప్రతిపక్షాన్ని మాటాడనివ్వకుండా చేయలేదు. కొందరు మాత్రమే నిర్వహించలో ఉన్నారు. తక్కినవారు సత్యాగ్రహం చేస్తున్నారు ముఖ్యంగా ప్రతిపక్షాలు అధికారంలో ఉన్న రాష్ట్రాలలో ఇది జరుగుతున్నది. ఆ ప్రభుత్వాలు వారిని ప్రోత్సహిస్తున్నాయి అని ఆమె అన్నారు.

మేము సత్యాగ్రహానికి, ప్రతిపక్షాలకు, వమర్శలకు వ్యతిరేకం కాదు. అయితే మైనారిటీ మెజారిటీని నోరుమూయించే ప్రయత్నం చేస్తే దానికి మేం వ్యతిరేకం అత్యవసరపరిస్థితి ప్రకటనకు ముందు జరిగిందల్లా ఆరోపార్లమెంట్‌లో, శాసన సభల లోపలబయట అన్నిచోట్లా జరిగింది అదే ఒక శక్తివంతమైన చిన్నవర్గం మెజారిటీ పక్షాన్ని మాటాడనివ్వకుండా చేస్తూవచ్చింది అని ఆమె అన్నారు.

కొన్నిదేశాలు భారతదేశంపై చేస్తున్న విమర్శలను ప్రధాని ప్రస్తావించి ఏ దేశంలో నయినా తమకిష్టంలేని ప్రభుత్వం ఉంటె ఆ ప్రభుత్వంవ్యవహారాల్లో జోక్యం చేసుకోవడం తమ హక్కుగా కొన్ని దేశాలు భావిస్తున్నాయి. కాని మాకుఎంతో ముఖ్యమైన పాటిపై మేము వ్యాఖ్యానించ కూడదంటారు" అని అన్నారు.

బంగ్లాదేశ్ విషయంలో భారతదేశం గైకొన్న వైఖరిని అక్రమజోక్యమన్నారు. పాకిస్తాన్‌ను భారతదేశం నిర్మూలించ దలచుకున్నదని ఈ దేశాలలో విమర్శించారు.

ఇతర దేశాలవ్యవహారాల్లో జోక్యం చేసుకునే హక్కు తమకుకలదనీ. ఆర్థికంగా చేతి డిచేయవచ్చుననీ.రాజకీయంగాఒంటి ఒడివచ్చుననీ సైనికంగాకూడా జోక్యం చేసుకునే హక్కు కలదనీ ఇప్పుడు అన్ని దేశాలలో పత్రికలు మాత్రమేగాదు ప్రభుత్వాలుకూడా బాహాటంగా ప్రకటిస్తున్నాయి.

"భారతదేశం అలు సోవియట్ అనుకూల దేశంగానీ, ఇటు పశ్చిమరాజ్యాల ఉపగ్రహంకానీ కాదు. ఎవరికవదనుండి అభినేవారికవదనుండి సహాయం తీసుకుంటుంది" "మా ఆదర్శాలను వదులుకొని దిగివచ్చి రాజీపడదలచుకోలేదు. దీనిలో సిగ్గువలసినదేమీలేదు" అని ప్రధాని ఇందిరాగాంధి అన్నారు.

"ఏదక్క దేశం చేసే సహాయం మా సమస్యల పరిష్కారానికి చాలదు.

దేశం చిన్నదియితే పదికోట్ల జాలర్లు పడేసే సమస్యలు పరిష్కారం కావచ్చు కాని మా దేశం చాలాపెద్దది. బయటి నుండి వచ్చే సహాయంవల్ల సమస్యలు పరిష్కారం కాజాలవు. మాకుమేము స్వశక్తితో పరిష్కరించుకోవలసిందే.

పశ్చిమదేశాల పత్రికలు మా దేశం విషయం వచ్చేసరికి రెండు నాల్కలతో వ్యవహరిస్తున్నాయి. మాపై దాడి జరిగినప్పుడు దురాక్రమణ జరిగినప్పుడుదానిని ప్రతిఘటించడంకూడా తప్పన్నాయి. ఉక్కు ఫ్యాక్టరీ పెట్టుకోదలచితే ఇండియాపండే చిన్నదేశాలు అలాంటి లప్పుసని చేయకూడదన్నాయి. భారతీయ సమాజాన్ని గ్రామీణ జీవితానే అస్థిపెడి రేనేటి ప్రపంచంలో అంతర్జాతీయంగా వచ్చే సవాళ్ళను ఎలా ఎదుర్కోవాలో వాటి ఆలోచించడు.

తనపై వస్తున్న విమర్శలను ఆమె ప్రస్తావించి ఇవి తనకేం కొతకాదనీ తన తండ్రిని కూడా నిరంతర అని ఇదేవిధంగా విమర్శించారనీ తనకున్న అధికారాలు ప్రపంచంలోని అందరి ప్రభుత్వాధినేతలకు ఉన్నాయని ఆమె అన్నారు. ఉద్యోగాలలో నియమించే తొలగించే అధికారాలు అన్ని ప్రభుత్వాలకు ఉన్నాయి.

దేశంలో జరిగినదానికి బాధ్యతంతా ప్రతిపక్షాల వారిదేనని తాను అనడంలేదన్నారు. "తప్పుమనదే. పెడఫోరణి ఎలెత గానే దానిని అక్కడే ఆణచివేయవలసి ఉండెను. ఇప్పుడు ఇతరులను అనిలాభం లేదు"

ప్రతిపక్షాలను గానీ మరొకరిని గానీ తప్పుపట్టి లాభంలేదు. ప్రతిష్టంభన ఏర్పడింది కాబట్టి ఇప్పుడేంచేయాలి అనేది ఆలోచించాలి. పరిస్థితిని బాగుచేయడంలో ప్రతిపక్షాల పాత్ర కూడా ఉంటుంది. కాని వారు ఆ విధంగా వ్యవహరించలేదు.

దేశంలో నిర్బంధకాండ నాగుతున్నదని అమ్నెస్టీ ఇంటర్నేషనల్, సోషలిస్టు ఇంటర్నేషన్ సంస్థలు చేసిన విమర్శలకు ఆమె సమాధానిస్తూ వేరే దేశాల్లో సక్రమంగా నిరంతరత్వం నిలుపుతూత్వం సాగుతుంటే అది వార్తలు కనపడదనీ భారతదేశంలో గోరంతజరిగిన కొండంత చేస్తారనీ, వేరే దేశాల్లో మూకుమ్మడి హత్యాకాండ జరిగిన కిమ్మనకుండనీ ఈ సంస్థలు ఇక్కడ కొద్ది మందిని అరెస్టు చేసినంత మాత్రాన గగ్గోలు పెడుతున్నారనీ మేధావులు విజ్ఞులే అంటే ఇదేనా అని ఆమె అన్నారు.

భూమిలో దాచిన బంగారం పట్టివేత

కాకినాడపట్టణం, సెప్టెంబర్ 19 (యు.ఎన్.ఐ)

భూమిలో పదిలంగాదాచిన బంగారానికి కూడా ఈ రోజుల్లో భద్రత లేదు.

శ్రీకాకుళం జిల్లా బారువ గ్రామంలోని ఒక పూస్తామి తన తోటలో పాతిపెట్టిన 2.4 కిలోల బంగారాన్ని బుధవారం నాటి రాత్రి కేంద్ర ఎక్సైజు అధికారులు స్వాధీనపరుచుకున్నారు. ఇంటి గోడల్లో దాచిన అయిదు గ్రాముల వెండిని కూడా అధికారులు స్వాధీనం చేసుకున్నారని ఎక్సైజు అసిస్టెంటు కలెక్టర్ శ్రీ ఎం. ధర్మయ్య యు.ఎన్.ఐ విలేకరికి చెప్పారు.

నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం కార్యవర్గం

(ఆంధ్రభూమి విలేకరి)

హైదరాబాద్, సెప్టెంబర్ 19

ఇటీవలముఖ్యమంత్రి వ్రారంభోత్సవం జరిపిన ప్రభుత్వ నాల్గవతరగతి ఉద్యోగుల సంఘానికి ఈ క్రింద వారు నూతన కార్యవర్గంగా ఎన్నికయ్యారు.

గౌరవాధ్యక్షుడు శ్రీ కాశం సాహెబ్, అధ్యక్షుడు శ్రీ కె. రామకృష్ణ. సంయుక్త అధ్యక్షుడు శ్రీ జి.శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు సర్వశ్రీ టి. కృష్ణారెడ్డి, కె. బాలమల్లయ్య కె. హుస్సేన్, బి. ఫుల్లన్న, ఎ. రషీద్. కె. నారాయణ. ప్రధాన కార్యదర్శి శ్రీ బి. ఓదెయ్య. కార్యదర్శులు శ్రీ పి. రాజయ్య. శ్రీ ఎ. చంద్రయ్య. కోశాధికారి శ్రీ ఎస్. నరసయ్య. నిర్వహణా కార్యదర్శులు శ్రీ ఎల్. నరహరి. శ్రీఅస్కాలీ అలీ. వీరు రెండేళ్ళపాటు పదవిలో ఉంటారు.

పెదపల్లి గుమాస్తా సేవింగ్ సొసైటి

పెదపల్లి, సెప్టెంబర్ 19

కరీంనగర్ జిల్లా పెదపల్లి గుమాస్తా పాడుపు సంఘం 14వ వార్షికోత్సవమహాసభ ఇటీవల ఇక్కడ వ్యవసాయ మార్కెట్ ఆవరణలో గ్రామ పంచాయతీ అధ్యక్షుడు శ్రీ వేముల రామణయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో కార్యవర్గం ఎన్నికలు జరిగాయి. అధ్యక్షుడు శ్రీ ఆర్లిపోచాలు. కార్యదర్శి శ్రీ మోర పుల్లయ్య సహాయ కార్యదర్శి శ్రీ దెప్పలంకి శంకరయ్య కోశాధికారి శ్రీ గుండేటి పుల్లయ్య కార్యవర్గ సభ్యులు శ్రీ పి. రామలింగం. శ్రీ కోలపాండయ్య. శ్రీ ఆర్లెంకి రామన్న ఎన్నికైనారు.

తెలుగు తయారీదారు మంత్రి

బి-టెక్స్

తామర, దురద, కురుపులు, గజ్జి, పొడిగుండు, పుండ్లు, చలలో చెయ్యి కాలు మడమలు, బంగారు దేహముమీద గాయములకు వాడితే అతి తప్పక నయమగును

తయారీదారు: [illegible]

UPSC Advt. No. 38

APPLICATIONS ARE INVITED FOR THE FOLLOWING POSTS:

